20-09-25 Samayam_Layout 1 9/20/2025 3:01 AM Page 1

SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

సమయం

మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 18 | సంచిక: 361 | ఎడిటర్ : విక్రం కుమార్ | శనివారం 20 సెప్టెంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |

సమర్థ నీటి నిర్వహణతో

# కరువును పారద్రోలుతాం

## భూగర్భ జలాలు పెంచుకోవాల్సి ఉంది



- డిసెంబరు 25 నాటికి పోలవలం డయాఫ్రమ్ వాల్ పూర్తి
- ఉమ్మడి ఎపిలో అధికా ప్రాజెక్టులు ప్రారంభించా
- నల్లగొండ ఫ్లోరైడ్ నిర్మూలనకు శ్రీశైలం నీటిని తరలించా
- నదుల అనుసంధానానికి తాము సిద్ధంగా ఉన్నాం
- నీటి పారుదల ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు ప్రకటన

ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పూర్తిగా తిరోగమనంలో పయనించిందని, విధ్వంసంతో పరిపాలన ప్రారంభించిన వారు విధ్వంసంతోనే చరిత్రలో నిలిచిపోయారని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. జగన్ చేతకాని పాలనలో పోలవరం పనులు రివర్స్ అయ్యాయని విమర్శించారు. దెబ్బతిన్న డయాఫ్రం వాల్‌ను 2025 డిసెంబరు నాటికి పూర్తి చేసి, పోలవరానికి పూర్వ వైభవం తీసుకొస్తామని చంద్రబాబు సభకు హామీ ఇచ్చారు.

**అమరావతి :** నీటిని సమర్థంగా నిర్వహిస్తే కరవు అనే మాట రాదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఎక్కడికక్కడ భూగర్భ జలాలను పెంచుకోవాల్సిన అవసరం ఉందని, ఈ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సరైన వినియోగంతో రాష్ట్రంలో 700 టీఎంసీల మేర భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. పదేళ్లలో 439 టీఎంసీలు కృష్ణా డెల్టాకు తీసుకొచ్చినట్లు- తెలిపారు. డిసెంబరు 25 నాటికి పోలవలం డయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తామని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు రెండో రోజు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు ప్రాజెక్టులపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీ, తెలంగాణలో మెజారిటీ- ప్రాజెక్టులు తాను ప్రారంభించినవే అని వెల్లడించారు. తొలిసారి అనంతపురంలో రైతులకు పెట్టుబడి

మిగతా 5 లో



# అసాధ్యం

## 30లోపు స్థానిక ఎన్నికలు

## కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదు

- ఎమ్మెల్యేల వ్యవహారంపై స్పీకర్‌దే తుది నిర్ణయం
- కేసీఆర్ కుటుంబంలో అంతర్గత కలహాలకు కవిత బలి
- కాళేశ్వరంపై సీబీఐ విచారణలో కిషన్ రెడ్డి మోకాలడ్డు
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేంవత్ రెడ్డి వ్యాఖ్యలు
- సీఎంతో భేటీ అయిన న్యూజెర్సీ గవర్నర్

“ సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక ఎన్నికలు జరపడం కష్టమని సీఎం రేంవత్ రెడ్డి తెలిపారు. కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదని స్ప ష్టం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత అంశంపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని చెప్పకొచ్చారు.

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 19:** స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక ఎన్నికలు జరపడం కష్టమని తెలిపారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపైనా స్పందించారు. కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదని స్పష్టం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత అంశంపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేల జీతాల నుంచి రూ.5000 ఆ పార్టీకే వెళ్తుందని అన్నారు. నిధులు సైతం బీఆర్ఎస్‌కే వెళ్తున్నాయని తెలిపారు. అసెంబ్లీ వేదికగా మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్ తమకు 37మంది ఎమ్మెల్యేల బలం ఉందని, సమయం కేటాయించాలని కోరారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్, బీజేపీ, ఇతర పార్టీలకు సంబంధించిన పలు అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కుటుంబంలో అంతర్గత కలహాలు ఉన్నాయని, కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తును కేంద్రం అడ్డుకుంటోందని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావు కలిసి ఒక ఆడపిల్ల (కవిత)పై దాడి చేయాలని చూస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇది వారి కుటుంబ సమస్య అని, దీనికి తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. నేను ఎక్కడా కవితకు సపోర్ట్ చేయడం లేదు. ఇది వారి ఇంటి సమస్య.

మిగతా 2 లో

## బ్రాండ్ అంబాసిడర్లుగా మారండి

- పెట్టుబడులను సాదారంగా ఆహ్వానిస్తున్నాం
- భవిష్యత్తు తరాలకు అవకాశాలు సృష్టించండి
- 2027 నాటికి ఎలక్ట్రికల్ వాహనాలే ఎక్కువ
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 2






## ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సంచలన నిర్ణయం

ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సర్కార్ మరో సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించాలని నిర్ణయించినట్లు సమాచారం.

సీబీఐకి అప్పగించాలని ఆలోచన

## మళ్లీ సీఎంపై సంచలన వ్యాఖ్యలు




రేవంత్ టార్గెట్ చేస్తున్న రాజ గోపాల్‌రెడ్డి 2



## చంద్రబాబు గారూ... ఇదేం రాక్షసత్వం


మా వాళ్లను ఎందుకు అడ్డుకుంటున్నారు?

- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరిస్తున్నారంటూ వైసీపీ ఆందోళనలు
- నిరసనకారులపై లాఠీఛార్జ్, అరెస్టులను ఖండించిన జగన్ 2
- ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని ఘాటు విమర్శలు



## ‘పాకిస్థాన్‌లో సొంత ఇంట్లో ఉన్న ఫీలింగ్’

మరో వివాదానికి తెరలేపిన కాంగ్రెస్ చీఫ్ సామ్ పిట్రోడా 4



పాకిస్థాన్‌లో హఫీజ్ సయీద్‌ను కలిసినందుకు

## మన్మోహన్‌సింగ్ కృతజ్ఞతలు 4




## టీడీపీలో చేరిన ముగ్గురు ఎమ్మెల్సీలు

పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన సీఎం చంద్రబాబు

## మరో మూడు రోజులు వాన

- పలుచోట్ల భారీ వర్షాలు
- 4 జిల్లాలకు ఎల్లో హెచ్చరిక



02



## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

- కాంగ్రెస్‌ను ప్రజలు తరుముతారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

3

20-09-25 Samayam_Layout 1 9/20/2025 3:01 AM Page 2





# ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సంచలన నిర్ణయం

## సీబీఐకి అప్పగించాలని ఆలోచన

**హైదరాబాద్, సెప్టెంబర్ 19:** గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సర్కార్ మరో సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ వ్యవహారంపై సిట్‌ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ విచారణలో భాగంగా సిట్ అధికారులు కీలక ఆధారాలను సేకరించారు. ఆ క్రమంలో పలువురిని సైతం విచారించారు. అందులోభాగంగా ముఖ్యమైన ఆధారాలను సేకరించిన సంగతి తెలిసిందే. మరో వైపు రూ. లక్షల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారాన్ని సైతం ఇప్పటికే రేవంత్ సర్కార్ సీబీఐకి అప్పగించిన విషయం విదితమే. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. అయితే కేసీఆర్ ప్రభుత్వ హయాంలో విపక్ష పార్టీల్లోని కీలక నేతలపైనే కాకుండా.. స్వపక్షంలోని పలువురు నేతల ఫోన్లు సైతం ట్యాపింగ్ గురైనట్లు గుర్తించారు. దీంతో ఈ వ్యవహారంపై రేవంత్ సర్కార్ సిట్‌ను ఏర్పాటు చేసింది. సిట్ దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. అంతేకాకుండా.. పలువురు పోలీస్ ఉన్నతాధికారులు సైతం ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అరెస్టయిన సంగతి తెలిసిందే. ఈ కేసును సైతం సీబీఐకి అప్పగించేందుకు రేవంత్ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించింది. ఎన్నికలకు కొద్ది రోజుల ముందు మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. దీంతో బీఆర్ఎస్ ప్రభుత్వంపై నాటి ప్రతిపక్ష పార్టీలు విమర్శలు గుప్పించాయి. దాంతో తాము అధికారంలోకి వస్తే ఈ వ్యవహారంపై విచారణ జరుపుతామని అప్పటి పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. ఆ క్రమంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. దాదాపు 13 నెలల విచారణ అనంతరం నివేదికను ప్రభుత్వానికి అప్పగించింది. ఈ కేసును సైతం సీబీఐకి అప్పగిస్తూ.. రేవంత్ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. అలాగే ఫోన్ ట్యాపింగ్ కేసును సైతం సీబీఐకి అప్పగించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

# రేవంత్ టార్గెట్ చేస్తున్న రాజగోపాల్‌రెడ్డి

## మళ్లీ సీఎంపై సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 19:** కాంగ్రెస్‌లో కొందరు నాయకుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ముఖ్యంగా మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని టార్గెట్ కొన్నిరోజులుగా తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నారు. తాజాగా స్థానిక సమస్యల పరిష్కారంపై రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ.. రేవంత్ రెడ్డికి చురకలంటించారు. అసెంబ్లీ నియోజకవర్గం లోని స్థానిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు సమకూర్చాలంటూ మహబూ బ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి చేసిన సూచనను మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మెజారిటీ ఎమ్మెల్యేల అభిప్రాయం కూడా ఇదే అని నేను భావిస్తున్నాను. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి నిధులు ఉపయోగపడతాయి. సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, స్థానిక సమస్యల పరిష్కారానికి అవసరమైన మేరకు నిధులు కేటాయించా ల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అన్న వాస్తవాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి వ్యవహరించాలి అని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సూచించారు.

# టికెట్ల ధరలపై ఆర్టీసీ క్లారిటీ




**హైదరాబాద్, సెప్టెంబర్ 19:** పండుగల నేపథ్యంలో బస్సు టికెట్ చార్జీలను పెంచినట్లు జరుగుతున్న ప్రచారాన్ని టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం ఖండించింది. టికెట్ చార్జీలు పెరిగాయనే ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేసింది. ప్రధాన పండుగల సమయాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 16 ప్రకారం తిరుగు ప్రయాణంలో ఖాళీగా వచ్చే సర్వీసులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మే-రకు టికెట్ ధరలను సంస్థ సవరిస్తుందని పేర్కొంది. స్పెషల్ బస్సుల్లో మాత్రమే సాధారణ చార్జీలో 50 శాతం వరకు సవరణ అమల్లో ఉంటుందని వివరించింది. టీజీఎస్ ఆర్టీసీలో 2003 నుంచి ఈ పద్ధతి ఆనవాయితీగా వస్తోందని, ఇప్పుడే స్పెషల్ బస్సుల్లో కొత్తగా చార్జీలను సవరణ చేస్తున్నట్లు కొందరు దుష్ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికింది. ప్రధాన పండగలైన సంక్రాంతి, దసరా, రాఖీ పౌర్ణమి, వినాయక చవితి, ఉగాది, తదితర సమయాల్లో హైదరాబాద్ నుంచి ప్రయాణికులు ఎక్కువగా సొంతూళ్లకు వెళ్తుంటారు. ఈ సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం నడుపుతుంది. రద్దీ మేరకు హైదరాబాద్ సిటీ బస్సులను కూడా జిల్లాలకు తిప్పుతుంది. తిరుగు ప్రయాణంలో ప్రయాణికుల రద్దీ ఉండకపోవడంతో ఖాళీగా ఆ బస్సులు వెళ్తుంటాయి. ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. పండుగల సమయాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే 50 శాతం వరకు టికెట్ ధరను సవరించుకునే వెసులుబాటును సంస్థకు ఇచ్చింది. ‘ అని టీజీఎస్‌ఆర్టీసీ తెలిపింది. టీజీఎస్‌ఆర్టీసీలో ప్రస్తుతం 10 వేల వరకు బస్సులు సేవలందిస్తున్నాయి. పండుగ సమయాల్లో రద్దీకి అనుగుణంగా ప్రతి రోజు సగటున 500 నుంచి 1000 వరకు స్పెషల్ బస్సులను మాత్రమే సంస్థ నడుపుతుంది. ఆ స్పెషల్ బస్సుల్లో మాత్రమే జీవో ప్రకారం చార్జీల సవరణ ఉంటుంది. మిగతా రెగ్యులర్ సర్వీసుల చార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదని టీజీఎస్‌ఆర్టీసీ స్పష్టం చేసింది. బతుకమ్మ, దసరా పండగల నేపథ్యంలో ఇప్పుడు కూడా స్పెషల్ బస్సులను సంస్థ నడుపుతోందని టీజీఎస్‌ఆర్టీసీ తెలిపింది. రద్దీ ఎక్కువగా ఉండే ఈ నెల 20తో పాటు 27 నుంచి 30 తేదీ వరకు వరకు, అలాగే అక్టోబర్ 1, 5, 6 వ తేదీల్లో నడిచే స్పెషల్ బస్సుల్లోనే చార్జీల సవరణను సంస్థ చేయనుందని పేర్కొంది. ఆయా రోజుల్లో తిరిగే రెగ్యూలర్ సర్వీసుల చార్జీల్లో ఎలాంటి మార్పు చేయలేదని స్పష్టం చేసింది. పండగల సమయాల్లో నడిచే అన్ని బస్సుల్లోనూ చార్జీలను సవరించారని కొందరు ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేస్తున్నారని.. ఈ ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేస్తోంది.

# సెప్టెంబర్ 30లోపు స్థానిక ఎన్నికలు అసాధ్యం

మొదటి పేజీ తరువాయి

ఆస్తి తగాదాల వల్ల వారి కుటుంబ సమస్యలు బజారున పడ్డాయి. ప్రజలు కేసీఆర్ కుటుంబాన్ని తిరస్కరించారు. ఆ నలుగురిని తెలంగాణ ప్రజలు బహిష్కరించారని రేవంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తు చేయిస్తామని గతంలో కిషన్ రెడ్డి చెప్పారని, కానీ ఇప్పుడు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని రేవంత్ ప్రశ్నించారు. సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో దర్యాప్తు జరుపుతామని కిషన్ రెడ్డి గతంలో చెప్పారు. కానీ ఇప్పటివరకు ఎందుకు మాట్లాడటం లేదు? కేటీఆర్ ఏం చెబితే కిషన్ రెడ్డి అది చేస్తారు. సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేస్తే అన్ని వివరాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ కేసు నుంచి సీబీఐ మొదటి నుంచి దర్యాప్తు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వ నివేదిక ఆధారంగా దర్యాప్తు చేస్తే అన్ని వివరాలు బయటకు వస్తాయి. కాళేశ్వరం సీబీఐ విచారణ జరపకుండా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ మెట్రో రైలుపై మాట్లాడుతూ, ఎల్ అండ్ టి తీసుకునే నిర్ణయాలపై ప్రభుత్వం ఆలోచిస్తుందని చెప్పారు. డ్రగ్స్ నియంత్రణకు తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి డ్రగ్స్‌ను కంట్రోల్ చేస్తున్నాం. మా ఈగల్ టీం గోవా వెళ్లి డ్రగ్స్‌తో సంబంధం ఉన్నవారిని పట్టుకుంది. హైదరాబాద్‌లో దొరికిన డ్రగ్స్ తయారీ కంపెనీ గత ప్రభుత్వంలోనే ఏర్పడింది. కేటీఆర్ బామ్మర్ది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్‌తో దొరికారని ఆరోపించారు.



కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదు.. హరీష్ రావే మాకు 37 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని అసెంబ్లీలో చెప్పారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. బీజేపీ, టీఆర్ఎస్ ఈ విషయంలో రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. నక్సలైట్లు లొంగిపోవడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పాలసీలు తీసుకొచ్చాయని చెప్పారు. టెర్రరిస్టులతో చర్చలు జరపడానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పుడు, నక్సలైట్లతో చర్చలు చెప్పడానికి ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. లోకేష్ నాకు తమ్ముడు లాంటివాడు అని కేటీఆర్ చెప్పారు. మరి తమ్ముడు లోకేష్ తండ్రిని జైల్లో పెట్టినప్పుడు కేటీఆర్ ఎక్కడ ఉన్నాడని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని రేవంత్‌రెడ్డి తెలిపారు. 2047 నాటికి తెలంగాణ ప్రాధాన్యత రంగాలను వివరించారు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి ఫ్యూచర్‌సిటీని నిర్మిస్తున్నాం. విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీకి కనెక్టివిటీ ఏర్పాటు చేస్తాం. హైదరాబాద్-బెంగళూరు మధ్య బుల్లెట్ రైలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తాం. 2034 కల్లా ట్రిలియన్ డాలర్ల, 2047 కల్లా మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది మా లక్ష్యం. దేశ జీడీపీలో 10 శాతం తెలంగాణ నుంచే రావాలనేది మా ధ్యేయం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో న్యూజెర్సీ గవర్నర్ పిలిప్ డి.మర్ఫీ ఢిల్లీలో శుక్రవారం భేటీ అయ్యారు. విద్యా, గ్రీన్ ఎనర్జీ, ఎంటర్‌టైన్‌మెంట్, మౌలిక వసతులు , మూసీ రివర్ ఫ్రంట్ తదితర అంశాలపై ముఖ్యమంత్రి... న్యూజెర్సీ గవర్నర్ చర్చించారు. తెలంగాణ విజన్ 2047 సాధనలో తమ ప్రభుత్వం చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి వివరించారు. ఐటీ-, ఫార్మా రంగంలో తెలంగాణ రాష్ట్రం ప్రాధాన్యాన్ని సీఎం తెలియజేశారు. భేటీలో గవర్నర్ సతీమణితో పాటు- న్యూజెర్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారండి

- పెట్టుబడులను సాదారంగా ఆహ్వానిస్తున్నాం
- భవిష్యత్తు తరాలకు అవకాశాలు సృష్టించండి
- హైదరాబాద్‌కు ఘన చరిత్ర
- 2027 నాటికి ఎలక్ట్రికల్ వాహనాలే ఎక్కువ : సీఎం





**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:** దేశంలోనే ఎక్కడా లేని ఘన చరిత్ర హైదరాబాద్‌కు ఉన్నదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో పెట్టుబడులకు ఆహ్వానం పలుకుతున్నామని పేర్కొన్నారు. పెట్టుబడిదారులకు మద్దతుగా నిలుస్తామని... తెలంగాణలో పెట్టే పెట్టుబడులకు భద్రత ఉంటుందని తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టి తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం చేపడుతున్నామని వ్యాఖ్యానించారు. పరిపాలన చేసేందుకు రాజకీయ సంకల్పం ఎంతో అవసరమని చెప్పుకొచ్చారు. భవిష్యత్ తరాలకు అవకాశాలను సృష్టించాలనేది తమ ఆలోచన అని తెలిపారు. దేశంలో యంగెస్ట్ స్టేట్ (కొత్త రాష్ట్రం) తెలంగాణ అని ఉద్ఘాటించారు. కొత్త రాష్ట్రమైనా తెలంగాణ, హైదరాబాద్‌కు ఘనమైన చరిత్ర ఉందని నొక్కిచెప్పారు సీఎం రేవంత్‌రెడ్డి. ఢిల్లీలో పబ్లిక్ ఎఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా 12వ వార్షిక సదస్సు శుక్రవారం జరిగింది. ఈ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047 రూపొందించామని వివరించారు. తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్‌గా విభజించామని వెల్లడించారు. కోర్ అర్బన్ ఏరియాలో కోటి మంది నివసిస్తున్నారని... ఇక్కడ కాలుష్యకారక పరిశ్రమలను నగరం వెలుపలికి తరలిస్తున్నామని తెలిపారు. సెమీ అర్బన్ ఏరియాను తయారీ రంగం జోన్‌గా (మాన్యుఫాక్చర్) నిర్ణయించామని చెప్పుకొచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి . తెలంగాణ అభివృద్ధికి తగినట్లు 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 150 కిలోమీటర్లు పొడిగించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ప్రస్తుతం అయిదు లక్షల మంది మెట్రోలో పయనిస్తున్నారని.. దానిని 15 లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పుకొచ్చారు. సబర్మతీ తీరంలా మూసీని మారుస్తామని.. అందుకు మూసీ పునరుజ్జీవంపై దృష్టి సారించామని తెలిపారు. 2027 నాటికి హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలే ఎక్కువగా ఉండనున్నాయని.. అందుకే ఈవీలకు రాయితీలు ప్రకటించామని పేర్కొన్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. ‘రాష్ట్ర అవసరాలకు తగినట్లు రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం చేస్తున్నాం. భవిష్యత్ అవసరాలకు తగినట్లు భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. విమానాశ్రయం నుంచి భారత్ ఫ్యూచర్ సిటీ అనుసంధానిస్తాం. తెలంగాణలో సేంద్రియ పంటలు పండుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా డ్రగ్స్ సమస్య ఉంది.. మేం తెలంగాణలో డ్రగ్స్‌ను కంట్రోల్ చేశాం. డ్రగ్స్ నిర్మూలనలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. జ్ఞానంతో పాటు నైపుణ్యం అవసరం. యువతలో నైపుణ్యాలు పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం’ అని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ‘మహాత్మా గాంధీ యంగ్ ఇండియా స్ఫూర్తిని అనుసరిస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో చదువుకున్న వాళ్లకు ఉద్యోగాలు వస్తాయి. స్పోర్ట్స్‌లో దక్షిణ కొరియా వంటి చిన్న దేశాలకు వచ్చే మెడల్స్ చూస్తే ఆశ్చర్యం కలుగుతోంది. ఒలింపిక్స్‌లో పతకాల సాధనే లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. తెలంగాణకు భూపరివేష్టిత రాష్ట్రం (ల్యాండ్ లక్డ్) కావడంతో ఓడ రేవు లేదు. మచిలీపట్నం ఓడ రేవు అనుసంధానానికి ఫ్యూచర్ సిటీ నుంచి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే.. దానికి సమాంతరంగా రైల్వే లైన్ మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. 2025, డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ విజన్ డాక్యుమెంట్ విడుదల చేస్తాం. బల్క్ డ్రగ్స్ ఉత్పత్తిలో 40 శాతం తెలంగాణనే చేస్తోంది. వ్యాక్సిన్ల తయారీలో హైదరాబద్ ముందు వరుసలో ఉంది’ అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# మరో మూడు రోజులు వాన

## పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం

## నాలుగు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ

**హైదరాబాద్, సెప్టెంబరు 19:** హైదరాబాద్‌లో కుండపోత వాన పడుతోంది. హయత్ నగర్ ఎల్బీ నగర్ ప్రాంతాల్లో పడుతున్న వానకు జనజీవనం అస్తవ్యస్తమైంది. ఏకదాటిగా అరగంట నుంచి జోరు వాన దంచి కొడుతోంది. హైదరాబాద్‌లో కుండపోత వర్షాలతో నగరంలోని అనేక ప్రాంతాలు వరదల బారినుండి తట్టుకోలేకపోయాయి. ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో తెలంగాణలో మూడ్రోజులపాటు ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదారాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. నిజామాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, నాగర్ కర్నూల్ ఈ నాలుగు జిల్లాలకూ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. తెలంగాణ నుంచి నైరుతి రుతుపవనాల ఉపసంహరణ అక్టోబర్ మొదటి వారంలో ఉంటుందని తెలిపింది. రహదారులు కాలువలుగా, కాలనీలు చెరువుల మాదిరి తలపిస్తున్నాయి. లోతట్టులో ఉన్న ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ఆదివారం దురదృష్టవశాత్తు ముగ్గురు వ్యక్తులు నాలాల్లో గల్లంతయ్యారు. ఎవరైనా గల్లంతైయిన 24 గంటల అనంతరం మృతి చెందినట్లుగా అధికారికంగా ధ్రువీకరిస్తున్నారు.



# ప్రజాస్వామ్యంలో ట్రంప్‌లాంటి పాలన పనికిరాదు

## ప్రజలకు సేవ చేయడంలో విల్ పవర్ అవసరం : సీఎం రేవంత్

**హైదరాబాద్, సెప్టెంబర్ 19:** ప్రజాస్వామ్యంలో ఇష్టంవచ్చినట్టు పరిపాలన చేస్తానంటే ఎక్కువరోజులు మనుగడ సాగించలేరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇదే రీతిలో పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఆయనలాగే గత సీఎం పరిపాలన సాగింపు ఇప్పుడు.. అధికారం కోల్పోయారని ఎద్దేవా చేశారు. పరిపాలన చేయాలంటే పొలిటికల్ విల్ చాలా అవసరమన్నారు. తెలంగాణలో సైతం ఒక ట్రంప్ ఉండే వారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ఆ తెలంగాణ ట్రంప్‌ను ప్రజలు పక్కన పడేశారంటూ ఎద్దేవా చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా శుక్రవారం పబ్లిక్ అఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రంప్ లాంటి వ్యక్తుల ఆటలు చాలా రోజులు కొనసాగవని జోస్యం చెప్పారు. రాత్రి కలలో అనుకున్నది ట్రంప్ పగలు అమలు చేస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. డొనాల్డ్ ట్రంప్ ఒక రోజు ప్రధాని మోదీని.. తన మిత్రుడని పేర్కొంటారన్నారు. ఆ వెంటనే భారత్‌పై 50 శాతం టారిఫ్‌లు విధిస్తారంటూ ట్రంప్ వ్యవహార శైలిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ ఎండగట్టారు. భారతీ-యులకు వీసాలు ఇవ్వకపోతే అమెరికాకే నష్టమని పేర్కొన్నారు.

# షూటింగ్‌లో ఎన్టీఆర్‌కు గాయం

**హైదరాబాద్,సెప్టెంబరు19 :** యంగగ్ -టైగర్ ఎన్టిఆర్ గాయపడ్డారు. హైదరాబాద్‌లో ఓ యాడ్ షూటింగ్‌లో ఆయన కాలికి గాయమైంది. వెంటనే ప్రాథమిక చికిత్స అందించారు. అయితే ఆది చిన్న గాయమే అని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఎన్టిఆర్‌కు గాయమైందని తెలియగానే ఆయన త్వరగా కోలుకోవాలని అభిమనులు సోషల్‌మీడియాలో పోస్ట్‌లు చేస్తున్నారు. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టిఆర్ ఓ సినిమా చేస్తున్నారు. ఈ సినిమాకు ’డ్రాగన్’ అనే -టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. హై వోల్టేజ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపొందనుంది. ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.

20-09-25 Samayam_Layout 1 9/20/2025 3:01 AM Page 3



# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు



- 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను ప్రజలు తరుముతారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

**హైదరాబాద్, సెప్టెంబర్ 19:** వచ్చే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 420 హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి జూబ్లీహిల్స్ జైత్రయాత్రతో ప్రజలు సురుకు పెట్టాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. పొరపాటున మళ్లీ కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపిస్తే సంక్షేమ పథకాలు అమలు కావని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ సమావేశం లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రేపటి తెలంగాణ భవిష్యత్తును జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక డిసైడ్ చేస్తుందన్నారు కేటీఆర్. అరచేతిలో వైకుంఠం చూపించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జూబ్లీహిల్స్‌లో గులాబీ జైత్రయాత్ర తోనే సురుకుపెట్టాలన్నారు. పొరపాటున కాంగ్రెస్‌ను గెలిపిస్తే సంక్షేమ పథకాలను అమలు చేయాల్సిన అవసరం తమకు లేదని ఆ పార్టీ నాయకులు భావిస్తారని చెప్పారు. కారు కావాలో కాంగ్రెస్, బీజేపీ బేకార్ గాల్లు కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. తెలంగాణ రక్షగా, గొంతుగా ఉన్న కేసీఆర్‌ను లేకుండా చేయాలన్నదే బిజెపి, కాంగ్రెస్ ఉమ్మడి లక్ష్యం అన్నారు. బీఆర్ఎస్ పార్టీని ఖతం చేస్తే కాంగ్రెస్‌ను ఈజీగా ఫుట్ బాల్ ఆడుకోవచ్చని బీజేపీ భావిస్తుందన్నారు. రేవంత్ ప్రభుత్వం చేసిన మోసంతో రాష్ట్రంలో ఏ ఒక్క ఆడబిడ్డ సంతోషంగా లేదన్న కేటీఆర్, గీతక్క ,సీతక్క ,సురేఖ అక్కలు మాత్రమే సంతోషంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ బిజెపిల జాయింట్ వెంచర్ రేవంత్ ప్రభుత్వం అని కేటీఆర్ విమర్శించారు. రాహుల్ గాంధీ ఓట్ చోర్ అంటున్న మోడీని, మోసగాడనే అదానీని రేవంత్ వెనుకేసుకొస్తున్నాడని చెప్పారు. రాహుల్ బేకార్ అన్న గుజరాత్ మోడల్ ను ప్రశంసించిన రేవంత్, వేటకుక్క అన్న సిబిఐని కేసీఆర్ మీదకే ప్రయోగించాడని తెలిపారు. దేశంలోని ముస్లింల మనోభావాలకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం చేసిన వక్ఫ్ సవరణలకు వ్యతిరేకంగా రాజ్యసభలో బీఆర్ఎస్ ఓటు వేసిందన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణలను దేశంలో అందరి కంటే ముందు రేవంత్ ప్రభుత్వమే అమలు చేసిందని గుర్తుచేశారు. ఇలా ఎందుకు చేశారో చెప్పాలని ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ మంత్రులు, నేతలను ముస్లింలు నిలదీయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. చరిత్రలో తొలిసారి ముస్లిం మంత్రి లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని కేటీఆర్ పేర్కొన్నారు.

### ఆల్మట్టి ఎత్తు పెంచితే నోట్లో మన్నే

కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచి తెలంగాణ రైతాంగానికి మరణ శాసనం రాస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో జల్సాలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచాలని మూడు రోజుల కిందట కర్ణాటక మంత్రిమండలి నిర్ణయం తీసుకుంటే దున్నపోతు మీద వాన పడ్డట్టుగా సిఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విరుచుకుపడ్డారు. కేవలం 100 టిఎంసీల కోసమే ఆల్మట్టి ఎత్తు పెంచడం లేదన్న కేటీఆర్, కృష్ణా జలాల్లోని తెలంగాణ హక్కును బొందపెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డిలను ఎడారులుగా మార్చేందుకు కర్నాటక కాంగ్రెస్ కుట్ర పన్నిందని ఆరోపించారు. అక్కడా కాంగ్రెస్సే, ఇక్కడా కాంగ్రెస్సే అయినా మాట్లాడే దమ్ము, తెలంగాణ రైతుల పొట్టగొడుతుంటే ఆపే ధైర్యం లేవా? అని రేవంత్ ను నిలదీశారు. ఆల్మట్టి ఎత్తు పెంచితే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఎందుకు పనికిరాకుండా పోతుందని కేటీ–ఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో 90 శాతం పనులు పూర్తైన పాలమూరు రంగారెడ్డి పథకం నిర్వీర్యం అవుతుంటే పాలమూరు బిడ్డగా చెప్పుకునే రేవంత్ చూస్తూ ఊరుకోవడం దారుణమన్నారు.

### ఓట్ల చోరీ కంటే ఎమ్మెల్యేల చోరీ పెద్దది

ఓట్ చోరి కంటే ఎమ్మెల్యేల చోరి పెద్ద నేరం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేల చోరిపై మాట్లాడకపోవడం రాహుల్ రెండు నాల్కల ధోరణికి నిదర్శనమని.. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయిస్తేనే ఓట్ చోరిపై మాట్లాడే నైతిక అర్హత ఉంటుందన్నారు. ఓట్ చోరీపై గొంతు చించుకుంటున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, తెలంగాణలో తమ పార్టీ చేసిన ఎమ్మెల్యేల చోరీపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఓట్ల చోరీ ఒక నేరమైతే, ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలను దొంగిలించడం అంతకంటే పెద్ద నేరమని, అది ప్రజాస్వామ్యాన్ని పట్టపగలు ఖూనీ చేయడమేనని మండిపడ్డారు. రాహుల్ గాంధీకి సిగ్గు,శరం ఉంటే బీఆర్ఎస్ గుర్తుపై గెలిచి కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఎమ్మెల్యేలతో వెంటనే రాజీనామా చేయించాలని కేటీఆర్ సవాల్ విసిరారు. అప్పుడే ఆయనకు ఓట్ల చోరీ గురించి మాట్లాడే నైతిక అర్హత ఉంటుందని స్పష్టం చేశారు.

# ఇందిరా మహిళా శక్తి ద్వారా పేదరిక నిర్మూలన

- రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు భాగస్వామ్యం
- మహిళా శక్తి బజార్‌లో సరస్ మేళాను ప్రారంభించిన సీతక్క




**హైదరాబాద్, సెప్టెంబరు 19:** ఇందిరా మహిళా శక్తి ద్వారా పేదరికాన్ని నిర్మూలిస్తాం, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే పేదరికం అంతం అవుతుందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు భాగస్వామ్యం కల్పించడం తమ సంకల్పమని చెప్పారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. హైటెక్ సిటీలోని ఇందిరా మహిళా శక్తి బజార్‌లో సరస్ మేళాను సీతక్క ప్రారంభించారు. మంత్రి వెంట ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, బాలల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, మహిళా అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభ, వ్యవసాయ కమిషన్ సభ్యురాలు భవాని రెడ్డి, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, అదనపు సీఈవో కాత్యాయిని, స్త్రీనిధి ఎండి విద్యాసాగర్ రెడ్డి, సీఈవో సీతా పల్లచోళ తదితరులు పాల్గొన్నారు. మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రి సీతక్క సందర్శించి మహిళలతో మాట్లాడి ఉత్పత్తులను కొనుగోలు చేశారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ హైటెక్ సిటీ వంటి విలువైన ప్రదేశాన్ని గ్రామీణ మహిళల చేతివృత్తులు, ఉత్పత్తుల ప్రదర్శన కోసం కేటాయించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి మహిళను కోటీశ్వరురాలిని చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, ఇప్పటివరకు బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు 27వేల కోట్ల రుణాలను సమకూర్చినట్లు వెల్లడించారు. మహిళలకు అవకాశాలు కల్పిస్తే వారు ఆకాశాన్ని చీల్చి అంతరిక్షంలోకి వెళ్ళగలరని నిరూపించారని గుర్తుచేసిన మంత్రి, మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని హామీ ఇచ్చారు. బ్యాంక్స్ రుణాల ద్వారా వడ్డీ వ్యాపారుల దోపిడీని అడ్డుకున్నామని, మహిళా సంఘాలు క్రమశిక్షణ, నమ్మకానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని చెప్పారు. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన లక్ష్యమని, ఈ ప్రయత్నం తరహాలోనే హైదరాబాద్‌లో మరికొన్ని ప్రదేశాలను కూడా మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనకు కేటాయిస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు ఎదగాలని పిలుపునిచ్చిన మంత్రి సీతక్క, ఈ సందర్భంగా మహిళా సంఘాలకు లోన్లు సుల ఓభంగా అందజేస్తున్న పలువురు బ్యాంకర్లను సన్మానించారు.

# తుమ్మడిహట్టిపై హరీష్ అబద్ధాలు


**అంచనాలే వయకుండానే బడ్జెట్ లెక్కలా ● అతి తెలివితేటలు వద్దని ఉత్తమ్ ఎద్దేవా**



**హైదరాబాద్, సెప్టెంబరు 19:** తుమ్మడిహట్టి బ్యారేజ్, చేవెళ్ల–ప్రాణాహిత బ్యారేజ్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,. అయితే ఇప్పటి వరకు అంచనాలపై ఎలాంటి లెక్కలు సిద్ధం చేయలేదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. దీనిపై అబద్ధపు లెక్కలు కట్టిన హరీష్ రవు తీరుపై మంత్రి మండిపడ్డారు. మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. తుమ్మడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి రూ.35 వేల కోట్లు ఖర్చు అవుతుందని, 4.47 లక్షల ఎకరాలకు ఆయకట్టు అందుతుందని హరీష్ రావు చేసిన ప్రకటన అసత్యమని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి పరిస్థితిలో హరీష్ రావు అంచనాలు ఎలా చెబుతారు? ఇది ఆయన అతితెలివితేటలకు అద్దం పడుతున్నట్లే అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హరీష్ రావు చేస్తున్న 35 వేల కోట్ల వ్యయం, 4.47 లక్షల ఎకరాల ఆయకట్టు– ప్రకటనలు అవాస్తవమని, ఇవి పూర్తిగా ప్రజలను తప్పుదోవ పట్టించే ఉద్దేశ్యంతోనే చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం అంచనాలు సిద్ధం చేసిన వెంటనే అధికారికంగా ప్రకటిస్తుంది. కానీ హరీష్ రావు లాంటి నేతలు అసత్య ప్రచారం చేయడం తగదు. తెలంగాణ సమాజం ఇలాంటి వ్యాఖ్యల పట్ల అప్రమత్తంగా ఉండాలి‘ అని మంత్రి హెచ్చరించారు. తన ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తుందని, ముఖ్యంగా రైతు సంక్షేమం పట్ల కట్టు–బడి ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. సాగునీరు, త్రాగునీరు అందించేందుకు ప్రాజెక్టుల నిర్మాణాలను వేగవంతం చేస్తున్నామని ఆయన తెలిపారు.

# త్వరలో టూరిజం కాన్‌క్లేవ్

**పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యం ● మంత్రి జూపల్లి వెల్లడి**



**హైదరాబాద్, సెప్టెంబరు 19:** తెలంగాణలో త్వరలోనే అత్యున్నత స్థాయి టూరిజం కాన్‌క్లేవ్ నిర్వహిస్తున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. పెట్టుబడులే లక్ష్యంగా ఈ టూరిజం కాన్‌క్లేవ్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు టూరిజం శాఖ ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసిందని చెప్పుకొచ్చారు. శుక్రవారం ట్రావెల్, టూరిజం ఫెయిర్ 2025 ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు మంత్రి. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు మంత్రి జూపల్లి కృష్ణారావు. కొత్త పర్యాటక విధానం ఉపాధి, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలకు కాంక్లేవ్ దోహదం చేయనుందని తెలిపారు. టూరిజం రంగంలో పెట్టుబడులు పెట్టాలని సూచించారు. పెట్టుబడులు పెట్టేవారికి ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తోందని వెల్లడించారు. ప్రపంచ స్థాయి పర్యాటకానికి కావాల్సిన వనరులన్నీ తెలంగాణలోనే ఉన్నాయని వివరించారు. తెలంగాణ పర్యాటకానికి తగిన స్థాయిలో ప్రచారం లభించలేదని పేర్కొన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు. ఎగ్జిబిటర్లు, ట్రావెల్ , హాస్పిటాలిటీ–రంగంలో తెలంగాణకు బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 21వ తేదీ నుంచి 30వ తేదీ వరకూ బతుకమ్మ పండుగ వేడుకలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోందని తెలిపారు. చారిత్రక వెయ్యి స్తంభాల గుడి వద్ద బతుకమ్మ వేడుకలు ప్రారంభం అవుతాయని జూపల్లి తెలిపారు.



# నిరుద్యోగులే కాంగ్రెస్ పని పడ్తారు

**బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 19:** కాంగ్రెస్ పార్టీని నిరుద్యోగులే పని పడ్తారు అని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగుల చేతితో కాంగ్రెస్ ప్రభుత్వానికి పరాభవం తప్పదని హెచ్చరించారు. ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న అశోక్ సర్‌ను వనస్థలిపురం ఏరియాలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ఇప్పుడే వనస్థలిపురం ఏరియా హాస్పిటల్‌లో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న అశోక్ సర్‌ని పరామర్శించి వచ్చాను. ఆయన గత ఐదు రోజులుగా దీక్ష చేస్తున్నా ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేదు. ఆయన ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తున్నది. ఆయన డిమాండ్లు అసాధ్యమైనవి కానే కావు అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలలో కనీసం ఈ దసరాకు 50,000 ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వమని కోరుతున్నాడు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనకేమైనా ఫరవాలేదు తన పంతం నెగ్గాలి అన్న ధోరణిలో కొనసాగుతోంది. అశోక్ సర్‌ను గాంధీ హాస్పిటల్‌కు కాకుండా ఐసీయూ లేని వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి బలవంతంగా తరలించడంలోనే ఈ కుట్ర అర్థం అవుతుంది. నిరుద్యోగుల చేతిలో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. చివరకు ఆయన జై తెలంగాణ అని నినదించారు.

# ప్రాజెక్టులపై కాంగ్రెస్‌కు కనీస జ్ఞానం లేదు : హరీశ్‌రావు


**హైదరాబాద్, సెప్టెంబర్ 19:** కాళేశ్వరంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరిమీద ఒకరు తూటాలు పేల్చుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మ–రోసారి కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి ఎక్స్ వేదికగా స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై సెటైరికల్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రాజెక్టులపై కనీస జ్ఞానం లేదని విమర్శించారు. మేడిగడ్డ టు మల్లన్న సాగర్ – మొత్తం ప్రాజెక్ట్ ఖర్చు రూ. 84,000 కోట్లు అయితే.. జస్ట్ తమ్మిడి హెట్టి టు ఎల్లంపల్లి కి రూ. 35,000 వేల కోట్లట! కాళేశ్వరం పథకంతో 37 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్ళు ఇవ్వాలనేది లక్ష్యం అయితే, ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టుతో కేవలం 4.47 లక్షల ఎకరాలకే సాగు నీరట! కాళేశ్వరంలో నీటి వినియోగం 240 అయితే, ప్రాణహిత చేవెళ్లలో 80 మాత్రమేనట కాళేశ్వరం ప్రాజెక్టుతో పోల్చితే మూడో వంతు ఖర్చు చేస్తూ, పదోవంతు ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వరట! 35 వేల కోట్లు ఖర్చు చేసి, కేవలం 4.47 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలనే ఆలోచన అద్భుతం. అమోఘం. కాంగ్రెస్ ప్రభుత్వ ఇంజనీరింగ్ నైపుణ్యానికి ఇది మరో నిదర్శనం. ఇది కదా అసలైన మార్పంటే?’ అంటూ మాజీ హరీష్‌రావు ట్వీట్ చేశారు.

### పండుగలకు వస్తే ప్రజలకు పాపమైంది

పండుగలు వస్తే ప్రజలకు పాపమైంది అన్నట్టుగా ప్రజల నుంచి భారీగా దండుకునేందుకు ప్రజలు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని హరీశ్‌రావు మండిపడ్డారు. దీనిలోభాగంగా దసరాకు ప్రత్యేక బస్సుల పేరుతో అదనంగా 50 శాతం అధికంగా ఛార్జీలు వసూలు చేస్తామని టీజీఎస్ ఆర్టీసీ ప్రకటించడంపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పండుగలు వస్తే చాలు ఆర్టీసీ బస్సు ఛార్జీలు అడ్డగోలుగా పెంచి ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతుండటం సిగ్గుచేటు అని హరీశ్‌రావు మండిపడ్డారు. పల్లె వెలుగు సహా అన్ని రకాల ఆర్టీసీ బస్సుల్లో టికెట్ ధరలు విపరీతంగా పెంచి బతుకమ్మ, దసరా పండుగ సమయంలో సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల నుంచి ముక్కు పిండి ఛార్జీలు వసూలు చేయడం దుర్మార్గం అని నిప్పులు చెరిగారు. అదనపు సర్వీసుల పేరిట 50శాతం అదనపు ఛార్జీల దోపిడీ.. ప్రయాణికులకు పెను భారంగా మారుతున్నది. పండుగ సంబురం లేకుండా చేస్తున్నది అని ఆయన పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచకుండా, రెగ్యులర్‌గా నడిచే బస్సులకే పండుగ స్పెషల్ బోర్డులు తగిలించి చేస్తున్న ఈ దోపిడీ ముమ్మాటికీ ప్రజాపీడనే అవుతుంది. తెలంగాణ ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ సంతోషాన్ని లేకుండా చేయడమేనా ప్రజా పాలన, ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి? అని హరీశ్‌రావు నిలదీశారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటా

**అభివృద్ధే నా లక్ష్యం : కడియం శ్రీహరి**



**హైదరాబాద్, సెప్టెంబర్ 19:** ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. అభివృద్ధి చేస్తానని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు తాను మాట ఇచ్చానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెల్లడించారు. తనను ప్రజలు నమ్మి ఎమ్మెల్యేగా గెలిపించారని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమితో ఈ నియోజకవర్గానికి అన్యాయం జరుగుతుందని తాను భావించానని తెలిపారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌తో కలిసి పని చేస్తేనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని అనుకున్నానని చెప్పారు. దాంతో ఏడాదిన్నరగా కాంగ్రెస్ పార్టీతో కలిసి తాను పని చేస్తున్నానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. దేవాదుల కాల్వలు బాగు చేయాలని సీఎం రేవంత్‌ను కోరానన్నారు. అలాగే స్టేషన్ ఘన్‌పూర్ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి అండగా ఉన్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నిధులు సైతం అందించారని చెప్పారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శుక్రవారం నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వరంగల్‌లో పైవిధంగా స్పందించారు. ఇక బీఆర్ఎస్ నుంచి గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి రాజీనామా చేయాలంటూ నియోజకవర్గం వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించాయి. ఆ క్రమంలో నియోజకవర్గంలోని ఓటర్లు.. కడియం శ్రీహరి రాజీనామా చేయాలంటూ పోస్టు కార్డుల ద్వారా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తున్నారు. మరోవైపు.. నియోజకవర్గంలో ఎక్కడా యూరియా దొరకడం లేదని రైతులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో రాజీనామా చేయాలంటూ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని రైతులు సైతం డిమాండ్ చేస్తున్నారు.

## సంపాదకీయం




# అప్పుల ఊబి నుంచి బయటపడేదెలా?

రాష్ట్రాలు ఆర్థికంగా దెబ్బతిని అప్పులపాలు అయినా.. కేంద్రం చోద్యం చూస్తోంది. ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తున్న ప్రాంతీయ పార్టీల నేతలు అభివృద్ధి పేరుతో అప్పులు చేస్తున్నారు. పలు సందర్భాల్లో ఎన్నికల సంఘం,సుప్రీంకోర్టు గట్టిగానే హెచ్చరిస్తోంది. ఉచిత పథకాలతో జీతాలు కూడా చెల్లించడం గగనంగా మారుతోంది. ఈ దుస్థితి పోవాలి. ఇందుకు తెలుగు రాష్ట్రాల్లో అప్పులే నిదర్శనం. ఇలా ఎవరి ఇష్టం వచ్చినట్లుగా వారు అప్పులు చేయడం, అందుకు కేంద్రం అనుమతించడం, ఆ భారం ప్రజలు భరించాల్సి రావడం ఎంతకాలం అన్నది ప్రశ్నించుకోవాలి. రాష్ట్రాలు జీతాలు కూడా సక్రమంగా చెల్లించు కోలేక, ఉద్యోగులు రిటైర్ అయితే బెనిఫిట్స్ చెల్లించలేక నానాయాతన పడుతున్నాయి. అయినా ఉచిత పథకాలు, పెన్షన్లనే అభివృద్ధిగా చూపుతున్నారు. వీటన్నిటికన్నా రాజకీయ నాయకుల జీతభత్యాలే అత్యధికంగా ఉంటున్నాయి. దీనిని కూడా ముందుగా అరికట్టాలి. రాజకీయంగా దుబారాలపై దృష్టి పెట్టాలి. ఇకపోతే కేంద్రం కూడా రాష్ట్రాలను ఆర్థికంగా దెబ్బతీయడం..వారు పథకాలను సక్రమంగా అమలు చేయలేక పోవడం...అప్పులను బూచిగా చూపి దెబ్బతీయడం వంటి ప్రణాళికలతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోంది. మోడీ అధికారంలోకి వచ్చాక కేంద్ర రాష్ట్రాల మధ్య సఖ్యత దెబ్బతినడానికి ఇదే కారణం. రాష్ట్రాల ఆదాయ వనరులను దెబ్బతీయడమే గాకుండా నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు రావాల్సిన మొత్తాలను జిఎస్టీ ద్వారా అందడం లేదు. ప్రధానంగా కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా నిధులకు సంబంధించి కూడా అన్యాయమే జరుగుతోంది. మొత్తం పన్నుల్లో 42శాతం నిధులను రాష్ట్రాలకు పంపిణీ చేయాల్సి ఉండగా గడిచిన సంవత్సరాల్లో 37 శాతం నిధులనే పంపిణీ చేసింది. ఇప్పుడు జిఎస్టీ ఆదాయం తగ్గడం వల్ల రాష్ట్రాల ఇప్పుడు మరింత ఖర్చుల భారం పెరిగే అవకాశం ఉంది. ఏటా 5వేల కోట్ల ఆదాయం కోల్పోతామని ఇప్పటికే డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదాయం తగ్గినా ప్రజలకు మేలు జరగాలని ఎపి సిఎం చంద్రబాబు అన్నారు, ఇకపోతే వివిధ పథకాలతో కాకుండా నేరుగా ఉమ్మడి పథకాలకు కేంద్ర రాష్ట్రాలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. పన్నుల వాటా నిధులను సక్రమంగా విడుదల చేయడానికి కేంద్రం చొరవ తీసుకోవాలి. ఉచిత పథకాల పుణ్యమా అని అనేక రాష్ట్రాల్లో అప్పులపైనే భారం వేయాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ఇందుకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలే నిదర్శనం. ఇకపోతే ఎముకే లేదన్నట్లుగా అనేక రాష్ట్రాలు కూడా ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేస్తూ పోతున్నాయి. అప్పులు చేస్తూ సంక్షేమం పేరిట ఆర్థికస్థితిని దివాళా తీయి స్తున్నాయి. విభజన హామీలతో పాటు, అనేకపథకాల అమలుకు సంబంధించిన నిధులు కూడా కేంద్రం సక్రమంగా ఇవ్వడం లేదు. వైఎస్ జగన్, కెసిఆర్‌లు దుబారాలు చేసి రాష్ట్రాలను దివాళా తీయించారు. దీంతో రాష్ట్రాల ప్రగతి కుంటు పడుతోంది. అదే సమయంలో అప్పులు తెచ్చుకున్నా ఉదార పథకాలకు పందేరం చేస్తున్నారు. దీంతో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాయి. అప్పులు చేసిన డబ్బులతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని, ఆర్థికస్థితి బలంగా ఉందని ఉభయ తెలుగురాష్ట్రాల సిఎంలు నిస్సిగ్గుగా ప్రకటిస్తున్నారు. నిజానికి అప్పులతో రాష్ట్రాలు కుదేలవు తున్నాయి. మరోవైపు రాష్ట్రాలకి ఎంతో చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వ ప్రచారం చేసుకుంటున్నది. ఏమి చేశారో వివరాలు చెప్పడం లేదు. ఎపిలో కీలకమైన రెవెన్యూ లోటు అంశం ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉండిపోయింది. రాష్ట్ర విభజన జరిగిన తరువాత 2014-15లో ఎపి రాష్ట్ర లోటు రూ.16వేల కోట్లుగా ఉన్నట్లు కాగ్ తేల్చింది. ఈ వివరాలను రాష్ట్ర అధికారులు కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లారు. అయితే, వీటిని మోడీ సర్కారు పట్టించు కోలేదు. అలాగే తొలి ఐదేళ్ల కాలానికి సంబంధించి కూడా లోటు వివరాలను ఎప్పటికప్పుడు రాష్ట్ర అధికారులు కేంద్రానికి సమర్పించారు. పోలవరం అంచనాలపై పదేపదే చెబుతూ నిధులు విడుదల చేయాలని కోరారు. విద్యుత్, వ్యవసాయ రంగాల్లో సంస్కరణలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తోంది. అమరావతి రాజధాని నిర్మాణ బాధ్యతతమదేనని చెప్పుకున్న కేంద్రం కేవలం రూ.1500 కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొంది. రాష్ట్ర పథకాలకు కేంద్రం అందించే నిధుల్లో కూడా కోతలు పెరుగుతున్నట్లు ఆర్థికశాఖ చెబుతోంది. మోడల్ స్కూల్స్, పోలీస్ మోడర్నైజేషన్ స్కీమ్, మెగా ఫుడ్ ప్రాసెసిరగ్ యూనిట్లు, ఇతర నీటిపారుదల, రహదారుల నిర్మాణంవంటి పథకాలకు నిధులు తగ్గినట్లు ఆర్థికశాఖ చెబుతోంది. రాష్ట్ర విభజన సమయంలో ఏడు వెనుకబడిన జిల్లాలకు ఆర్థికసాయం చేస్తామని చెప్పిన కేంద్రం మూడేళ్లకే చేతులెత్తేసింది. నీతి ఆయోగ్ ఏర్పాటు సందర్భంగా ప్రధాని మోడీ కూడా కేంద్ర రాష్ట్ర సంబంధాలపై కొత్త నిర్వచనం ఇచ్చారు. కానీ మోడీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవడం లేదన్న విమర్శలు వస్తూనే ఉన్నాయి. నిధుల కేటాయింపు మొదలు, అభివృద్ధి పనులు కూడా పరస్పర విశ్వాసంతో కొనసాగించాలి. రాష్ట్రాలు తప్పుదోవ పడుతున్న సందర్భంలో అవసరమైన హెచ్చరికలు కూడా చేయాలి. తాజాగా మారిన రాజకీయాల క్రమంలో ఆయా రాష్ట్రాల ఆర్థిక స్తితిపైనా నీతి ఆయోగ్ ద్వారా హెచ్చరికలు చేయడం మంచిదే. ఇకపోతే సిఎంలుగా ప్రతి ఒక్కరూ ప్రధానితో నిరంతరం సమీక్షిం చుకునే అవకాశాలు ఉండాలి. కనీసం ఒక్కో రాష్ట్రానికి ప్రధాని నెలలో ఒక రోజయినా సమయం కేటాయించి రాష్ట్రాల బాగోగులు, సమస్యలు చర్చించాలి. నీతి ఆయోగ్ సమావేశా లను కూడా కనీసం మూడు నెలలకో మారయినా సమావేశ పరచి చర్చిస్తే మంచిది. ధాన్యం సేకరణ, నదీజలాల కేటాయింపు సమస్యలు, విద్యుత్ సమస్యలు, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలు వంటివి ఏవైనా కేంద్రం కూడా పెద్ద తరహాలో రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అప్పుడే కేంద్ర రాష్ట్రాల మధ్య బంధం బలోపేతం అవుతుంది. పార్టీలు వేరయినంత మాత్రాన దేశం వేరు కాదన్న విషయం ఆయా రాష్ట్రాల సిఎంలు కూడా గమనించాలి. పాలనాపరమైన విషయాల కోసం కేంద్రంతో నిత్యం సంబంధాలు నెరపాల్సిందే. అప్పుడే దేశ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి ఉమ్మడిగా ప్రణాళికలు రూపొందించే అవకాశం ఏర్పడుతుంది.

# ‘పాకిస్థాన్‌లో సొంత ఇంట్లో ఉన్న ఫీలింగ్’

- మరో వివాదానికి తెరలేపిన కాంగ్రెస్ చీఫ్ సామ్ పిట్రోడా



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:** ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ చీఫ్ సామ్ పిట్రోడా మరో కొత్త వివాదానికి తెరలేపారు. ఇటీవల దాయాది దేశంలో పర్యటించిన ఆయన.. పాకిస్థాన్ పర్యటనలో తనకు సొంత ఇంట్లో ఉన్నట్టే అనిపించిందని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు రాజకీయంగా దుమా ఓరం రేపాయి. పాకిస్థాన్ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ సానుకూల వైఖరి కనబరుస్తుందని బీజేపీ విమర్శించింది. తాజాగా ఫారిన్ పాలసీపై మాట్లాడిన సామ్ పిట్రోడా.. పొరుగుదేశాలైన పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్‌లతో సంబంధాలు మెరుగుపర్చుకోవడానికి భారత్ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయా దేశాల్లో పర్యటించినప్పుడు తన వ్యక్తిగత అనుభవాలను గురించి ఆయన పంచుకున్నారు. ‘నేను పాకిస్థాన్‌కు వెళ్లాను. కచ్చితంగా ఈ విషయం మీకు చెప్పాలి. అక్కడ నేను సొంత ఇంట్లో ఉన్నట్టు అనుభూతి చెందాను. నేను బంగ్లాదేశ్‌కు వెళ్లాను. నేపాల్‌కు వెళ్లాను. అక్కడ కూడా ఇంట్లో ఉన్న అనుభూతే కలిగింది’ అని వ్యాఖ్యానించారు. భారత ప్రజల జీన్స్, ఆయా దేశాల ప్రజల జీన్స్ ఒకటేనని, ఈ అన్ని దేశాల మధ్య దగ్గరి సంబంధాల కోసం సాంస్కృతిక సారూప్యతలు కూడా ఉన్నాయని సామ్ పిట్రోడా వ్యాఖ్యానించారు. అయితే ఉగ్రవాదం, హింస లాంటి కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయని అంగీకరించారు. అయితే పాకిస్థాన్‌ను పొగుడుతూ పిట్రోడా చేసిన వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా తప్పుపడుతోంది. ఇందులో ఆశ్చర్యమేమీ లేదని కాంగ్రెస్ మొదటి నుంచి పాకిస్థాన్‌పట్ల సానుకూల వైఖరే కనబరుస్తోందని విమర్శించింది.

# పాకిస్థాన్‌లో హాఫీజ్ సయీద్‌ను కలిసినందుకు మన్మోహన్‌సింగ్ కృతజ్ఞతలు

- జమ్మూకశ్మీర్ లిబరేషన్ ఫ్రండ్ చీఫ్ యాసిన్ మాలిక్ సంచలన విషయాలు వెల్లడి
- అఫిడవిడ్ ప్రతిని బీజేపీ నేత అమిత్ మాలవీయ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:** జైలులో ఉన్న కశ్మీర్ వేర్పాటువాద నేత, జమ్మూకశ్మీర్ లిబరేషన్ ఫ్రండ్ చీఫ్ యాసిన్ మాలిక్ సంచలన విషయం వెల్లడించారు. 26/11 ముంబై దాడుల ప్రధాన సూత్రధారి హాఫీజ్ సయీద్‌ను 2006లో పాకిస్థాన్‌లో తాను కలుసుకున్నందుకు అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ తనకు కృతజ్ఞతలు తెలిపారని పేర్కొన్నారు. గత ఆగస్టు 25న ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌లో యాసిన్ మాలిక్ ఈ విషయం తెలిపారు. ఈ అఫిడవిడ్ ప్రతిని బీజేపీ నేత అమిత్ మాలవీయ షేర్ చేశారు. పాకిస్థాన్ నుంచి తాను న్యూఢిల్లీకి తిరిగి రాగానే డీబ్రీఫింగ్ ఎక్సర్‌సైజ్‌లో భాగంగా ఐబీ స్పెషల్ డైరెక్టర్ వీకే జోషి తనను న్యూఢిల్లీలోని ఓ హోటల్‌లో కలిశారని, ప్రధానిని కలిసి ఆ వివరాలు తెలియజేయాల్సిందిగా తనను కోరారని యాసిన్ మాలిక్ తెలిపారు. అదే రోజు సాయంత్రం తాను మన్మోహన్ సింగ్‌ను కలిసినట్టు చెప్పారు. అప్పుడు జాతీయ భద్రతా సలహాదారు ఎన్‌కె నారాయణ్ కూడా అక్కడే ఉన్నారని అన్నారు. హాఫీజ్ సయీద్‌తో సమావేశం వివరాలను చెప్పినప్పుడు తన ప్రయత్నాలు, అంకితభావాన్ని వారు ప్రశంసించారని చెప్పారు. ఐడీ స్పెషల్ డైరెక్టర్ వీకే జోషి విజ్ఞప్తితోనే తాను హాఫీజ్‌ను, ఇతర పాక్ మిలిటెంట్ లీడర్లను కలిసానని, అయితే ఆ తర్వాత దురదృష్టవశాత్తూ తాను పాల్గొన్న సమావేశాన్ని వేరే కోణంలోంచి చిత్రీకరించారని మాలిక్ పేర్కొన్నారు. పాకిస్థాన్‌లో 2006 జరిగిన సమావేశానికి వెళ్లడం తాను వ్యక్తిగత చొరవతో తీసుకున్నదని కాదని, పాకిస్థాన్‌తో ‘అనధికారిక’ శాంతి ప్రక్రియలో భాగంగానే భారత ఇంటెలిజెన్స్ అధికారుల విజ్ఞప్తి మేరకే జరిగిందని యాసిన్ మాలిక్ వెల్లడించారు. పాక్ ప్రధానితో సహా ఫహీజ్ సయీద్, ఇతర పాక్ మిలిటెంట్ లీడర్లను కలుసుకోవడం వల్ల కశ్మీర్ అంశంపై శాంతి ప్రక్రియకు ప్రధాని మన్మోహన్‌కు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఐడీ ప్రత్యేక డైరెక్టర్ వీకే జోషి తనను ఢిల్లీలో కలిసి కోరినట్టు తెలిపారు. అందుకు అంగీకరించిన తాను సయీద్, ఇతర నేతలను పాకిస్థాన్‌లో జరిగిన యునైటెడ్ జిహాద్ కౌన్సిల్ సమావేశంలో కలుసున్నానని వెల్లడించారు. ఇది బహిరంగంగానే జరిగిదని, సమావేశం వివరాలను కూడా తాను భారత అగ్రనాయకత్వానికి తెలియజేశానని చెప్పారు. తనపై బనాయించిన కసులో 2006 సమావేశాన్ని ఎంతమాత్రం పరిగణనలోకి తీసుకోరాదని యాసిన్ మాలిక్ పేర్కొన్నారు. ఇది తనను వంచించడమే అవుతుందన్నారు. తనను శాంతి, సామరస్యానికి పాటుపడిన వ్యక్తిగానే చూడాలన్నారు. అయితే ఇందుకు విరుద్ధంగా పాక్ సమవేశం జరిగిన 13 ఏళ్ల తర్వాత, అది కూడా 370వ అధికరణ, 35ఎ అధికరణ రద్దుకు ముందు తనపై కేసు బనాయించి, తనపై టెర్రరిస్టు ముద్ర వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. టెర్రర్ ఫండింగ్ కేసులో 2017లో యాసిన్ మాలిక్‌కు జీవిత ఖైదు విధించారు. అయితే శిక్షను మరింత పెంచి మరణశిక్ష విధించాలని నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఢిల్లీ హైకోర్టును ఇటీవల కోరింది. దీనిపై నవంబర్ 10వ తేదీలోగా జవాబివ్వాలని యాసిన్ మాలిక్‌ను కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో యాసిన్ మాలిక్ తాజా అఫిడవిట్‌ను దాఖలు చేశారు. 2022లో విచారణ కోర్టు యాసిన్ మాలిక్‌ను టెర్రర్ ఫండింగ్ కేసులో దోషిగా నిర్ధారిస్తూ యావజ్జీవ ఖైదు విధించింది. మరణశిక్ష విధించేందుకు అర్హమైన అరుదైన కేసుగా ఈ కేసును భావించడం లేదని స్పష్టం చేసింది. కశ్మీర్‌లో అశాంతిని సృష్టించేందుకు పాకిస్థాన్ బేస్డ్ గ్రూపులతో యాసిన్ మాలిక్, హాఫీజ్ సయీద్, సైయద్ సలాహుద్దీన్, షబీర్ షా కుట్ర పన్నినట్టు ఎన్‌ఐఏ ఆరోపణగా ఉంది. కాగా, జేకేఎల్ఎఫ్‌పై నిషేధాన్ని ‘ఉప’ ట్రిబ్యునల్ ఇటీవల మరో ఐదేళ్లపాటు పొడిగించింది.

# మద్రాస్ హైకోర్టుకు బాంబు బెదిరింపు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:** పాఠశాలలకు, కళాశాలలకు, ప్రభుత్వ కార్యాలయాలకు, విమానాశ్రయాలకు, హైకోర్టులకు ఇలా వరుసగా బెదిరింపులు వస్తున్నాయి. తాజాగా మద్రాస్ హైకోర్టుకు శుక్రవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. మద్రాస్ హైకోర్టు అధికారిక ఈమెయిల్ ఐడీకి ఈ బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన కోర్టు సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో ఘటనాస్థలికి చేరుకొని తనిఖీలు చేపట్టారు. కోర్టు ప్రాంగణంలోని లాయర్లను బయటకు పంపి క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, ఇవాళ ఉదయం బాంబే హైకోర్టుకు కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చిన విషయం తెలిసిందే. కోర్టును బాంబులతో పేల్చేస్తామని శుక్రవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తి మెయిల్ చేశాడు. దాంతో అధికారులు అప్రమత్తమయ్యారు. అదనంగా పోలీస్ బలగాలను రప్పించి ముందుజాగ్రత్త చర్యగా భద్రతను కట్టుదిట్టం చేశారు. వారం వ్యవధిలో బాంబే హైకోర్టుకు బెదిరింపులు రావడం ఇది రెండోసారి కావడం గమనార్హం.

# గవర్నర్‌తో కజకిస్తాన్ రాయబారి భేటీ

## తెలంగాణ, కజకిస్తాన్ మధ్య కీలక ఒప్పందం



**హైదరాబాద్, సెప్టెంబరు19:** భారతదేశంలోని కజకిస్తాన్ రిపబ్లిక్ గౌరవ రాయబారి అజామత్ యెస్కారయేవ్ సెప్టెంబర్ 18, 19 తేదీలలో హైదరాబాద్‌కు అధికారిక పర్యటనకు వచ్చారు. వాణిజ్యం, పెట్టుబడి, ఆరోగ్య సంరక్షణ, విద్య, పునరుత్పాదక ఇంధనం, కనెక్టివిటీ రంగాలలో కజకిస్తాన్ రిపబ్లిక్-తెలంగాణ రాష్ట్రం మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో ఈ పర్యటన ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది.తన పర్యటన సందర్భంగా, తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను రాజ్ భవన్‌లో ఆయన కలుకున్నారు. ఈ సమావేశంలో, తెలంగాణ-కజకిస్తాన్ మధ్య వాణిజ్యం, పెట్టుబడులలో జరుగుతున్న పరిణామాలను గవర్నర్ వివరించారు. కీలక రంగాలలో సహకారం కోసం ఉన్న అపారమైన అవకాశాలను ఆయన వివరించారు. అనంతరం హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్‌లోని కజకిస్తాన్ రిపబ్లిక్ గౌరవ కాన్సులేట్‌ను ఆయన సందర్శించారు. నగరంలోని ప్రముఖ సంస్థలు, కార్పొరేషన్ల ప్రతినిధులతో ఉన్నత స్థాయి సమావేశాలను నిర్వహించారు. ప్రయోగశాలలు-ఔషధ సహకారాన్ని పెంపొందించడానికి కజకిస్తాన్‌లో యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్స్ తయారీ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడంపై చర్చలు జరిపారు. హైదరాబాద్‌ను ప్రపంచ ఆరోగ్య సంరక్షణ కేంద్రంగా గుర్తించడం, అపోలో హాస్పిటల్స్, KIMS హాస్పిటల్స్, నెఫ్రోప్లస్ ప్రతినిధులతో రాయబారి కీలక ఒప్పందం కుదుర్చుకున్నారు. వైద్య విద్య, చికిత్స, ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ సేవలలో భాగస్వామ్యంతో ముందుకు తీసుకెళ్లడంలో కజకిస్తాన్ ఆసక్తిగా ఉందని తెలిపారు.



# చిక్కుల్లో రాహుల్‌గాంధీ

## ఎన్నికల కమిషనర్‌పై ఆరోపణలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:** ఓట్ల చోరీపై నిర్వహించిన ప్రెస్ మీట్‌తో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చిక్కుల్లో పడ్డారు. దేశంలో ఓట్ల చోరీపై ఢిల్లీలోని కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం ఇందిరా భవన్‌లో రాహుల్ విలేకరుల సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ మీటింగ్‌లో ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఓటు దొంగలను, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్న వ్యక్తులను ఆయన రక్షిస్తున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా ఓట్ల తొలగింపునకు పాల్పడుతున్నట్టు ఆరోపించారు. కర్ణాటకలోని ఆలంద్, మహారాష్ట్రలోని రజోరా నియోజకవర్గాల్లో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రెస్ మీట్‌లో ఓట్లు ఎలా చోరీకి గురవుతున్నాయో వివరిస్తూ ఓ ఫోన్ నంబర్‌ను రాహుల్ ప్రదర్శించారు. అది ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు చెందిన అంజనీ మిశ్రా అనే వ్యక్తి ఫోన్ నంబర్. రాహుల్ ప్రెస్ మీట్ తర్వాత ఆ నంబర్‌కు ఫోన్ కాల్స్ వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై అంజనీ మిశ్రా అసహనం వ్యక్తం చేశారు. రాహుల్ ప్రెస్ మీట్ తర్వాత దేశం నలుమూలల నుంచి నిరంతరాయంగా కాల్స్ వస్తున్నట్లు చెప్పారు. ఆ ఫోన్ నంబర్‌ను తాను 15 ఏళ్లుగా ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. అంతేకాదు ఓటరు తొలగింపుకు సంబంధించి తాను ఎలాంటి దరఖాస్తు చేయలేదని వివరించారు. ప్రెస్ బ్రీఫింగ్‌లో రాహుల్ తన నంబర్‌ను ప్రస్తావించడం చూసి షాక్ అయినట్లు చెప్పారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు అంజనీ మిశ్రా మీడియాకు తెలిపారు. ప్రస్తుతం ఈ వ్యవహారం దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.


20-09-25 Samayam_Layout 1 9/20/2025 3:01 AM Page 5



# సమర్థ నీటి నిర్వహణతో కరువును పారద్రోలుతాం

మొదటి పేజీ తరువాయి

రాయితీ ఇవ్వడం ప్రారంభించామని అన్నారు. ఉపాధి లేక పాలమూరు జిల్లా నుంచి వలసలు వెళ్లేవారు అని గుర్తు చేశారు. ఫ్లోరైడ్ బాధిత నల్గొండ జిల్లాకు శ్రీశైలం జలాలు అందించామని తెలిపారు. నల్గొండకు లిఫ్ట్ ద్వారా ఎడమ కాలువ నీళ్లిచ్చామన్నారు. నదుల అనుసంధానంతో సాగుకు ఊతమని వాజ్‌పేయీకి సూచించానని తెలిపారు. అప్పుడు టాస్క్‌ఫోర్స్ వేసినా అనంతర పరిణామాలతో ముందుకు సాగలేదన్నారు. నదుల అనుసంధానం చేయాలని ప్రధాని మోదీకి సూచించానని తెలిపారు. నదుల అనుసంధానానికి కొన్ని రాష్ట్రాలు సిద్ధంగా లేవని మోదీ చెప్పారన్నారు. చొరవ చూపిన రాష్ట్రాలు ముందుకెళ్లాలని మోదీ సూచించారని తెలిపారు. సరైన సమయంలో గంగా, కావేరి అనుసంధానం చేపడతామన్నారు. నదుల అనుసంధానం బాధ్యత ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. 2020 కి పూర్తి కావాల్సిన ప్రాజెక్ట్ ను గత ప్రభుత్వం చెడ గొట్టిందన్నారు. ఇది నా పూర్వ జన్మసుకృతం.. మొత్తం 40 నదులు, 19 లక్షల వ్యవసాయ పంపుసెట్లు- ఉన్నాయి. నదులు అనుసంధానించి నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నారు. 2014-19 కాలంలో నీటిపారుదలకు రూ.68,417 కోట్లు- ఖర్చు చేశామన్నారు. వైసీపీ పాలనలో రూ.28,376 కోట్లు- మాత్రమే ఖర్చు చేశారు. ఈ ఏడాది నీటిపారుదలకు రూ.12,454 కోట్లు- ఖర్చు చేశాం. ఐదేళ్లలో నీటిపారుదలకు రూ.70 వేల కోట్లకుపైగా ఖర్చు చేస్తామన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టుల పూర్తికి చర్యలు చేపడతామన్నారు. మేజర్, మీడియం రిజర్వాయర్లలో 94 శాతం నీళ్లు వచ్చాయన్నారు. ఏ పని చేసినా కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి చేస్తుంది. మాకు నీళ్లు కావాలి అని ప్రకాశం జిల్లా వాళ్ళు చాలా సందర్భాల్లో అడిగారు. వెలిగొండ కు నీళ్లు ఇచ్చామని వైసిపి అబద్ధాలు చెప్పింది. 2059 కోట్ల ఖర్చు తో వచ్చే జులైకు ప్రకాశంలో కనిగిరి.. మార్కాపురం.. ఎర్రగొండపాలెం..కు నీళ్లు ఇచ్చే ఏర్పాటు- చేస్తామని సీఎం తెలిపారు. గత 5 సంవత్సరాల ప్రభుత్వ కాలం లో ప్రాజెక్ట్ లకు గ్రీజ్ కూడా పెట్టలేదు.. శ్రీశైలం ప్రాజెక్టు కు 204 కోట్ల తో టెండర్ల కు ఆహ్వానం.. వైసిపి పార్టీ కి సాగునీటి పై సరి అయిన విధానం లేదని సె-టైర్లు వేసిన ముఖ్యమంత్రి... అసెంబ్లీ హాలులో గత వైసీపీ ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టు ల పై మాజీ ముఖ్యమంత్రి తోపాటు-, మంత్రులు మాట్లాడిన వీడియోలను అసెంబ్లీలో ప్రదర్శించిన ముఖ్యమంత్రి... కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదు... సంకల్పబలం గట్టిగా ఉంది కాబట్టి పులివెందులకు సైతం నీటిని ఇచ్చాం అని చెప్పారు. అధికారంలో ఉన్నప్పుడు బాధ్యతగా ప్రవర్తించడం ప్రతి ఒక్కరి బాధ్యత... రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం 903 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే, కవ÷ు ఆ ప్రాజెక్ట్ ను నిలిపి వేసింది... ఏ పని చేసినా ఈ ప్రభుత్వం ప్రాధాన్య కార్యక్రమంగా చేస్తాము... కరువు జిల్లా గా ఉన్న ప్రకాశం జిల్లా కు వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీరు అందించేందుకు 1996 వ సంవత్సరం లో పునాది వేశాను.. 4306 కోట్ల ఖర్చు చేసాము,మరొక 2059 కోట్లు- ఖర్చు చేసి ఉంటే ప్రాజెక్ట్ పూర్తి అయ్యేది... కానీ ప్రాజెక్ట్ పూర్తి కాకుండానే గత ప్రభుత్వం హడావుడి గా ప్రారంభించింది.. ప్రకాశం పశ్చిమ ప్రాంతం సస్యశ్యామలం చేసేందుకు వచ్చే ఏడాది జులై వరకు పూర్తి చేస్తామన్నారు. కుప్పం ప్రాంతానికి నీళ్లు తరలించి జలహారతి ఇవ్వడంతో తన జన్మ సార్థకమైందన్నారు. పోలవరం నిర్మాణంలో సమస్యలు అధిగమిస్తూ వచ్చాం. గత పాలనలో ప్రాజెక్టు డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయింది. దీనికి మళ్లీ రూ.వెయ్యి కోట్లు- ఖర్చు చేసే పరిస్థితి ఏర్పడింది. డిసెంబరు 25 నాటికి పోలవలం డయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తాం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా వంశధార వరకు నీళ్లు తరలించవచ్చు. రూ.960 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు 75 శాతం పూర్తయ్యాయి. అక్టోబరులోనే అనకాపల్లి వరకు ఈ జలాలు తీసుకొస్తాం. రూ.1425 కోట్లతో ఈ ప్రాజెక్టును పోలవరం కుడి కాలువతో అనుసంధానించాం. శ్రీశైలంలో నిల్వ చేసిన నీళ్లు సీమ, హంద్రీనీవా, గాలేరు-నగరికి; మల్యాల నుంచి కుప్పం ప్రాంతానికి హంద్రీనీవా జలాలు తరలించాం. పులివెందులలోని చెరువులకూ నీళ్లందించాం. హంద్రీనీవా ప్రాజెక్టుపై ఇప్పటివరకు రూ.13 వేల కోట్లు- ఖర్చు చేశాం. దీని ద్వారా 40 టీ-ఎంసీల నీళ్లు తరలించగల్గుతున్నాం. హంద్రీనీవా మార్గంలో 6 రిజర్వాయర్లు పూర్తి చేశాం. తుంగభద్ర ప్రాజెక్టులో దెబ్బతిన్న 33 గేట్ల మరమ్మతులు చేశాం. శ్రీశైలం స్పిల్‌వే రక్షణకు రూ.204 కోట్లతో -టెండర్లు పిలిచాం. త్వరలో పూర్తిచేస్తాం. సోమశిల ప్రాజెక్టు మరమ్మతులు వచ్చే సీజన్‌కల్లా పూర్తి చేస్తాం. గత పాలనలో చిత్తూరు జిల్లాలో ప్రీ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు చేపట్టారు. వైకాపా వర్గీయుల కోసం రూ.2,144 కోట్లతో ప్రాజెక్టు చేపట్టారు. నిబంధనలు ఉల్లంఘించడంతో ఎన్‌జీటీ- సుప్రీం కోర్టుకు వెళ్లింది. పనులు నిలిపివేయించిన కోర్టు.. రూ.100 కోట్లు- ఫైన్ వేసి, రూ.25 కోట్లు- కట్టాలని చెప్పింది. వైకాపా నేతలు చేసిన తప్పులకు ప్రభుత్వం రూ.25 కోట్లు- జరిమానా కట్టింది‘ అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



## ఎవరు అడ్డం పడినా మంచి నిర్ణయాలను ఆపేది లేదు

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో అభివృద్ధి చేసే నిర్ణయంపై వెనక్కి తగ్గేది లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇది ప్రైవేటీకరణ కాదని, బెదిరింపులకు భయపడి మంచి నిర్ణయాలను ఆపే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. శుక్రవారం అసెంబ్లీలో సాగునీటి రంగంపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. పీపీపీ విధానం వల్ల ఎవరికీ నష్టం జరగదని సీఎం భరోసా ఇచ్చారు. "హైవేలను పీపీపీ పద్ధతిలో నిర్మించారు. అంతమాత్రాన ఆ రోడ్లు ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చేసినట్టా? ఆస్తి ప్రభుత్వానిదే. గడువు ముగిశాక ప్రభుత్వానికే అప్పగిస్తారు. అదేవిధంగా మెడికల్ కాలేజీల యాజమాన్యం కూడా ప్రభుత్వానిదే" అని ఆయన వివరించారు. ఈ విధానం ద్వారా నాణ్యత పెరిగి, పేదలకు ఉచితంగా మెరుగైన సేవలు అందుతాయని చంద్రబాబు పేర్కొన్నారు.

# చంద్రబాబు గారూ... ఇదేం రాక్షసత్వం



**అమరావతి :** చంద్రబాబు గారూ.. ప్రజారోగ్య రంగాన్ని, పేదల ఆరోగ్య భద్రతను కాపాడుకునేందుకు, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, ప్రజల తరఫున, వారి గొంతును గట్టిగా వినిపిస్తూ, వారితో కలిసి వైసీపీ యూత్, స్టూడెంట్ విభాగాల నేతృత్వంలో చేపట్టిన శాంతియుత ఆందోళనలు, ర్యాలీలను ఎందుకు పాశవికంగా అడ్డుకోవాలనుకున్నారు? లాఠీచార్జ్ లు ఎందుకు చేశారు? గృహనిర్బంధాలు, అరెస్టులు ఎందుకు చేశారు? ఈ రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం అనేది ఉందా? ప్రజల తరఫున నిరసన తెలిపే రాజ్యాంగ పరమైన హక్కులను కాలరాస్తారా? మీరు స్కాములు చేస్తూ తరతరాల ప్రజల ఆస్తులైన గవర్నమెంటు మెడికల్ కాలేజీలను మీ అనుయాయులకు అమ్మేస్తుంటే వాటిని ప్రశ్నించకూడదా? ప్రజల తరఫున గొంతెత్తితే అణచివేస్తారా? మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఇటు అసెంబ్లీ వెలుపలకూడా మా పార్టీ ఎమ్మెల్సీలు నిరసన తెలుపుతుంటే పోలీసులచేత దౌర్జన్యం చేయించడం మీ బరితెగింపు కాదా? ఇది కవర్ చేస్తున్న మీడియా ప్రతినిధులపై దాడులకు దిగుతారా? ఏమిటీ రాక్షసత్వం? మీరింతగా తెగబడినా ప్రజాప్రయోజనాల పరిరక్షణకోసం మా పార్టీ ఆధ్వర్యంలో మా నాయకులు, వీరితోపాటు యువతీయువకులు, స్టూడెంట్లు తెగింపు చూపారు. ప్రజల పక్షాన నిలిచి అటు శాసనమండలిలోనూ, ఇటు మెడికల్ కాలేజీల ఆవరణలోనూ విజయవంతంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను. పేదల ఆరోగ్య భద్రత, పేద విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణకోసం, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేంత వరకూ పోరాటాలు మరింత ఉద్ధృతంగా కొనసాగుతాయి" అంటూ జగన్ హెచ్చరించారు.

# స్కూళ్ల సెలవుల్లో మార్పులు

**అమరావతి :** స్కూళ్లకు దసరా సెలవుల తేదీల్లో మార్పు చోటు చేసుకుంది. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు సెలవులు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ మేరకు ఒక ట్వీట్ చేశారు. పాఠశాలలకు దసరా సెలవులు ఈ నెల 22వ తేదీ నుంచి ఇవ్వాలని ఉపాధ్యాయులు కోరుతున్నారని తన దృష్టికి వచ్చిందని మంత్రి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో.. వారి కోరిక మేరకు విద్యా శాఖ అధికారులతో చర్చించి సెలవులపై నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. దీని ప్రకారం.. దసరా పండుగకు సెప్టెంబర్ 22వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు సెలవులు ఇవ్వాలని నిర్ణయించామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ప్రభుత్వం తాజా నిర్ణయంతో దసరా పండుగకు 12 రోజులు రానున్నాయి. కాగా, అంతకు ముందు స్కూళ్లకు దసరా పండుగ సెలవులను సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు మొత్తం 9 రోజులు ప్రకటించారు. అయితే, దీనిపై పునరాలోచించాలని ఉపాధ్యాయులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి.. మరో 3 రోజులు పెంచుతూ 9 రోజుల సెలవులను కాస్తా 12 రోజులుగా ప్రకటించింది.

# శ్రీకాకుళంలో స్కూల్ దత్తత

## మంత్రి రామ్మోహన్ నాయుడుకు లోకేశ్ అభినందనలు





**అమరావతి :** శ్రీకాకుళం ఏడు రోడ్ల కూడలిలో దశాబ్దాల చరిత్ర ఉన్న ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్‌ను కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు దత్తత తీసుకోవడంపై మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు 'ఎక్స్' వేదికగా అభినందనలు తెలిపారు. రామ్మోహన్ నాయుడు మాదిరిగానే ప్రజాప్రతిని ధులు, పారిశ్రామి కవేత్తలు, దాతలు, పూర్వ విద్యార్థులు, ఎన్ఆర్ఐలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తమ పరిధిలోని పాఠశాలల అభివృద్ధికి చేయూతనందించాలని కోరారు. అందరం కలిసి ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌ను తీసుకొచ్చి రాష్ట్ర విద్యా వ్యవస్థను దేశానికే ఆదర్శంగా నిలుపుదామన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు శుక్రవారం ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్‌ను సందర్శించారు. క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి.. అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులతో భేటీ- అయ్యారు. దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ పాఠశాలను దత్తత తీసుకుంటు-న్నట్లు- ప్రకటించారు. దీనిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. విషయం తెలుసుకున్న మంత్రి లోకేశ్.. ఈ క్రమంలోనే కేంద్ర మంత్రికి అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలకు ప్రభుత్వం కూడా పూర్తి తోడ్పాటు- అందిస్తుందని చెప్పారు.

# టీడీపీలో చేరిన ముగ్గురు ఎమ్మెల్సీలు



**అమరావతి :** జగన్ నాయకత్వంలోని వైసీపీకి భారీ షాక్ తగిలింది. తాజాగా, ముగ్గురు శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీలు) టీడీపీలో చేరారు. ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, బల్లి కళ్యాణ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ శుక్రవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా వారికి పార్టీ కండువాలు కప్పి టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన ఎమ్మెల్సీలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ చేరికతో శాసనమండలిలో అధికార పార్టీ బలం మరింత పెరిగినట్లయింది. ఈ కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఎమ్మెల్యేలు సునీల్, విజయశ్రీ, పులివర్తి నానితో పాటు ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖర్, అనురాధ, చిరంజీవి, ఆలపాటి రాజేంద్రప్రసాద్, బీటీ నాయుడు, రామ్‌గోపాల్ రెడ్డి, కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. వీరితో పాటు ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ సుజయ్ కృష్ణరంగారావు, సీఎం కార్యక్రమాల సమన్వయకర్త మంతెన సత్యనారాయణ రాజు తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా, ఈ ముగ్గురు ఎమ్మెల్సీలలో బల్లి కల్యాణ్ చక్రవర్తి పదవీకాలం 2027 వరకు ఉండగా... మర్రి రాజశేఖర్, పద్మశ్రీ పదవీకాలం 2029 వరకు ఉంది. ఇంతకుముందే వైసీపీ నుంచి జయమంగళ వెంకటరమణ, పోతుల సునీత కూడా వైసీపీకి గుడ్ బై చెప్పి టీడీపీలో చేరడం తెలిసిందే.

# మద్యం కుంభకోణంలో కూపీ లాగుతున్న ఈడీ

## షెల్ కంపెనీల వివరాలు రాబుడుతున్న అధికారులు

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసు దర్యాప్తు ఇప్పుడు కీలక మలుపు తిరిగింది. ఢిల్లీలో గత పది రోజులుగా ఈడీ, ఆదాయ పన్ను శాఖ అధికారుల మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఏపీ మద్యం కుంభకోణంలో సిట్ అధికారులు మూడు ఛార్జిషీట్‌లు దాఖలు చేసిన అంశంపై ఆరా తీశారు. కాగా, నాలుగు రోజులు క్రితం అధికారులు విజయవాడ వచ్చి సిట్ అధిపతి రాజశేఖర్ బాబుతో చర్చలు జరిపారు. మూడు ఛార్జిషీట్లు-, షెల్ కంపెనీల వివరాలు, సీజ్ చేసిన స్థిర, చరాస్తుల వివరాలను ఊఉ అధికారులు సేకరించారు. ఆ తర్వాత గురువారం నాడు ఏక కాలంలో హైదరాబాద్, చెన్నై, ఢిల్లీలో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. హైదరాబాద్ లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్, సువర్ణ దుర్గ బాటిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలపై దాడులు చేశారు. అలాగే సికింద్రాబాద్ లోని రావు సాహెబ్ బూరుగు మహదేవ్ జ్యువెల్లరీస్ సహా మరో కంపెనీలో ఈడీ అధికారులు శుక్రవారం ఉదయం సోదాలు చేపట్టారు. అంతేకాకుండా, చెన్నైలోని ÷ూ మోహన్ లాల్ జ్యువెల్లరీస్ ప్రైవేట్ లిమిటె-డ్, ది ఇండియా ఫ్రూట్స్ ప్రైవేట్ లిమి-టె-డ్‌పైనా దాడులు చేశారు. అయితే, ఈ దాడుల్లో హైదరాబాద్ లోని మహదేవ్ జ్యువెల్లరీస్, చెన్నైలోని బంగారం షాపుల్లో కీలక డేటాను ఈడీ స్వాధీనం చేసుకుంది. ఈ నేపథ్యంలో త్వరలోనే కొంతమందికి నోటీసులు జారీ చేసి విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది. బ్లాక్ మనీని వైట్‌గా మార్చేందుకు బిల్లులు జారీ చేసి చెల్లింపులు జరిపినట్లు- గుర్తించిన ఈడీ అధికారులు.. దానికి సంబంధించిన కీలక డేటాను స్వాధీనం చేసుకున్నారు. దాదాపు రూ.175కోట్ల విలువైన బంగారు నాణేలు ఎవరి కోసం కొనుగోలు చేశారన్న దానిపై ఆరా తీస్తున్నారు. స్వాధీనం చేసుకున్న డేటా, బ్యాంక్ లావాదేవీలను నిశితంగా పరిశీలిస్తున్నారు. పూర్తి నివేదికను ఢిల్లీలో ఉన్న ఉన్నతాధికారులకు పంపించేందుకు కసరత్తు చేస్తున్నారు ఈడీ అధికారులు. నివేదికను పూర్తిస్థాయిలో రూపొందించి పంపే సమయంలో సిట్ ను ఈడీ అధికారులను సంప్రదిస్తున్నారు. మద్యం కుంభకోణంలో కొన్ని లావాదేవీలపై ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ దృష్టి సారించింది. ఈ రోజు ఉదయం 10.30 గంటల ప్రాంతంలో సోదాలు పూర్తి కావడంతో ఊఉ అధికారులు నివేదికను రూపొందించే పనిలో పడ్డారు. అయితే, ఈడీ దాడులు ప్రారంభం కావడంతో నిన్నంతా తాడేపల్లి ప్యాలెస్‌లో ఆందోళన నెలకొన్నట్లు- తెలుస్తోంది. ఈ రోజు ఉదయం 10.30 గంటల ప్రాంతంలో సోదాలు పూర్తి కావడంతో బెంగళూరుకు వైసీపీ అధినేత జగన్ వెళ్లారని తెలుస్తోంది.

# సీఐడీ అదుపులో ఆర్డీవో మురళి

**అమరావతి :** మదనపల్లె పూర్వ ఆర్డీవో మురళిని తిరుపతి సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి సబ్ కలెక్టరేట్లో ఫైల్స్ దహనం కేసులో మురళికి సుప్రీం కోర్టు నిన్న (గురువారం) బెయిల్ రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో శుక్రవారం మురళిని సీఐడీ పోలీసులు అదుపులోకి తీసుకుని తిరుపతి పద్మావతిపురంలోని సీఐడీ కార్యాలయానికి తరలించారు. రెవెన్యూ ఫైళ్ల దహనంపై దాదాపు ఆరు గంటల పాటు మురళిని సీఐడీ అధికారులు విచారించారు. అనంతరం అతడిని చిత్తూరు కోర్టుకు తరలించారు. ఈకేసులో ఏ2గా ఉన్న మురళి.. మదనపల్లె ఆర్డీవోగా ఉన్న సమయంలో ప్రభుత్వ భూముల ఫ్రీహోల్డ్‌లో అనేక అక్రమాలు చేసినట్లు సీఐడీ తేల్చింది. మొత్తం 48,360 ఎకరాల్లో, సుమారు 22,523 ఎకరాలు విధి విధానాలకు విరుద్ధంగా అక్రమంగా ఫ్రీహోల్డ్ చేసినట్లు గుర్తించింది. ప్రభుత్వ మార్పు తరువాత, ఈ అక్రమాలకు సంబంధించిన ఆధారాలను నాశనం చేయాలనే ఉద్దేశంతో ఏ1 గౌతమ్ తేజ్, ఏ3 వి. మాధవరెడ్డి, ఏ4 తుకారాంలతో కలిసి కార్యాలయానికి నిప్పు పెట్టించినట్లు విచారణలో సీఐడీ అధికారులు తేల్చారు. కాగా.. గతేడాది ఫైళ్ళ దహనం కేసులో ఏ2 నిందితుడుగా మురళిపై కేసు నమోదు అయ్యింది. ముందస్తు బెయిల్ కోసం మురళి హైకోర్టును ఆశ్రయించగా.. కోర్టు తిరస్కరించింది. దీంతో సుప్రీం కోర్టు వెళ్లి మధ్యంతర బెయిల్ పొందారు మురళి. అయితే గత జులై 8న తిరుపతిలో మురళిని సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. కానీ.. సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ ఉందని వెంటనే విడుదల చేశారు. ఈ క్రమంలో తాజాగా మురళి ముందస్తు బెయిల్‌ను సుప్రీం కోర్టు రద్దు చేయడంతో.. అతడిని సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు.

# ప్లాస్టిక్ రహిత ఏపీ లక్ష్యం..



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌ను ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మార్చే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ కోసం త్వరలోనే ఒక పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను తీసుకురానున్నట్లు ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. శుక్రవారం అసెంబ్లీలో ప్లాస్టిక్ వినియోగంపై ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. ప్లాస్టిక్ మన జీవితాల్లో భాగమైపోయిందని, దీనికి ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ప్లాస్టిక్ భూమిలో కలిసిపోవడానికి వందల ఏళ్లు పడుతోందని, మైక్రో, నానో రూపాల్లో ఇది పశువుల కడుపులోకి, చివరికి పసికందుల రక్తంలోకి కూడా చేరుతోందని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, రాబోయే రెండు, మూడు నెలల్లో ఒక సమగ్ర కార్యాచరణతో ముందుకొస్తామని స్పష్టం చేశారు. ప్లాస్టిక్‌పై పోరాటం రాజకీయ నాయకుల నుంచే మొదలుకావాలని పవన్ అభిప్రాయపడ్డారు. చిన్న కార్యక్రమాలకు కూడా విచ్చలవిడిగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసే సంస్కృతి పెరిగిపోయిందని, దీనికి అడ్డుకట్ట వేయాలని పిలుపునిచ్చారు. తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం విజయవంతంగా అమలవుతున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఇప్పటికే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణపై జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. సచివాలయాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చి, గాజు సీసాల్లో నీటిని అందిస్తున్నట్లు ఉదహరించారు. 'నిర్మల్ గ్రామ పురస్కారం' తరహాలో ప్లాస్టిక్ రహితంగా మారే గ్రామాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని ప్రకటించారు. అలాగే, బయోడీగ్రేడబుల్ ఉత్పత్తుల పరిశ్రమలను ప్రోత్సహించడంతో పాటు, సర్క్యులర్ ఎకానమీలో భాగంగా ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్లను, పార్కులను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ అంశాలపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేకంగా చర్చిస్తామని పవన్ కల్యాణ్ సభకు తెలిపారు.

20-09-25 Samayam_Layout 1 9/20/2025 3:01 AM Page 6



## బజాజ్ ఎలక్ట్రానిక్స్ షోరూం లో ఐఫోన్ 17 నూతన మోడల్ ను లాంచ్ చేసిన ఎమ్మెల్యే నాగరాజు .



హైదరాబాద్ మాదాపూర్ లోని బజాజ్ ఎలక్ట్రానిక్స్ షోరూం లో ఐఫోన్ 17 నూతన మోడల్ స్వయంగా నేడు గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శుక్రవారం లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ప్రతి ఒక్కరి జీవితాన్ని సులభతరం చేస్తుందని, యువత సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దేశంలో డిజిటల్ విప్లవానికి ఐఫోన్ వంటి ఆధునిక ఫోన్లు ఒక ప్రతీకగా నిలుస్తున్నాయని అభిప్రాయపడ్డారు.. ఈ కార్యక్రమంలో బజాజ్ ఎలక్ట్రానిక్స్ షోరూం మేనేజర్ వలీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు ఇక్బాల్ పరామర్శించిన బారు అరవింద్



**సమయం న్యూస్ సెప్టెంబర్ 19 :** కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇక్బాల్ యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఫరూక్ జానీ మాతృమూర్తి గత రెండు రోజుల కింద మరణించడం జరిగింది వారి నివాసంలో ప్రగాఢ సానుభూతి తెలియజేసే ఓదార్చడం జరిగింది బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బారు అరవింద్ బిఆర్ఎస్ నాయకులు మద్ది నరేందర్ పరామర్శించడం జరిగింది

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని



**- శరన్నవరాత్రుల ఏర్పాట్లను పరిశీలన..**

**వరంగల్ సెప్టెంబర్ 19. (సమయం న్యూస్) :** శరన్నవరాత్రుల నేపథ్యంలో భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని శుక్రవారం సందర్శించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అమ్మవారి దర్శనం చేసుకున్నారు.అనంతరం ఆలయ పరిసరాల్లో జరుగుతున్న శరన్నవరాత్రుల ఏర్పాట్లను పరిశీలించారు.శరన్నవరాత్రుల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాల అలంకరణతో సుందరంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే నాయిని వ్యక్తం చేశారు. భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలకు శాంతి, సమృద్ధి చేకూరాలని ఆకాంక్షించారు.

## స్త్రీ సంబంధించిన వ్యాధులకు గర్భిణీ స్త్రీలకు 121 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగింది



**- PHC డాక్టర్ రూబియా నాజ్**

**యాలాల మండలం,సెప్టెంబర్,19-09(సమయం న్యూస్) :** స్వస్థ నారి స్వశక్త పరివార్ కార్యక్రమం కింద సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండు వారకు జరిగే ఈ కార్యక్రమం మహిళా యొక్క ప్రత్యేక కార్యక్రమం కింద శుక్రవారం వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలోని యాలాల మండలంలో స్త్రీ సంబంధించిన వ్యాధులకు, గర్భిణీ స్త్రీలకు 121 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని PHC డాక్టర్. రూబియా నాజ్ తెలిపారు.స్త్రీలు శక్తివంతంగా ఉంటేనే కుటుంబం బాగుంటుందని దేశం అభివృద్ధి చెందుతుందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో PHN విజయ సుశీల, టీబీ సూపర్వైజర్ రాహత్ అలీ, MLHP DRS వైష్ణవి,తుల్జారాం, భువనేశ్వరి, స్రవంతి ఉన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన కొడంగల్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.ఆనంద్ రెడ్డి




**కొడంగల్, మండలం, సెప్టెంబర్,19-09(సమయం న్యూస్) :** ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి,తిరుపతి రెడ్డి సహకారంతో శుక్రవారం రోజు వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం లోని రుద్రారం గ్రామంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను దరిమిది రమేష్ 50,000 రూపాయలు,గొల్ల బందేప్ప 50,000 రూపాయలు చెక్కులను కొడంగల్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్. ఆనంద్ రెడ్డి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటయ్య గౌడ్, మాణిక్యం తదితరులు పాల్గొనడం జరిగింది.

# చంద్ర రాజేశ్వరరావు సేవలు ఎనలేనివి









**ఆశ్రమ వాసులను సన్మానించిన పల్లా వెంకట్ రెడ్డి.**

**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 19 సమయం న్యూస్ :** చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ ఫర్ సోషల్ ప్రోగ్రెస్ వృద్ధాశ్రమంలో సుదీర్ఘకాలం పాటు నివసిస్తూ 90 ఏళ్లు దాటిన ఆశ్రమ వాసులను ఘనంగా సన్మానించడం జరిగింది,ముందుగా 101 సంవత్సరం దాటి ఆరోగ్యంగా చురుకుగా తిరుగుతున్న స్వాతంత్ర సమరయోధుడు ఎడమ రామిరెడ్డిని సి ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, మాజీ శాసన సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి శాలువా కప్పి సన్మానించారు.ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో గత 23 సంవత్సరాలుగా నివసిస్తూ ఇటీవలే 90 జన్మదినం జరుపుకున్న సీనియర్ పాత్రికేయులు ఏ బి కె ప్రసాద్. బి. వేణుగోపాల్,పాలడుగు సీతాదేవి, బాలమ్మ, ఏలినేని సత్యనారాయణ, కె. సుమిత్ర చౌదరి, వైదేహి, మువ్వ గురవయ్య, పర్వతనేని లీలా కుమారి, జయప్రదంబ, ఈశ్వరమ్మ, సుబ్బలక్ష్మి, డాక్టర్ పి సరస్వతి, పి సంపూర్ణమ్మను సీ ఆర్ ఫౌండేషన్ కార్యదర్శి, శాసన మండలి మాజీ సభ్యు లు పీ.జె. చంద్ర శే ఖర రావు, సి ఆర్ పాలి క్లినిక్ డైరెక్టర్ డాక్టర్ కూనంనేని రజని, మహిళా సంక్షేమ కేంద్ర డైరెక్టర్ జో స్యభట్ల కల్పన , వృద్ధాశ్రమం స లాహకమిటి సభ్యులు టీ. రాజేంద్ర రావు, డాక్టర్ మండవ గోపీచంద్, మహిళా సంక్షేమ కేంద్ర సభ్యురాలు వి. లలిత, మల్లంపాటి వెంకటేశ్వర రావు ఆశ్ర మ వాసులను సన్మా నించారు.సి ఆర్ ఫౌండేషన్ ట్రెజరర్,వృద్ధాశ్రమ డైరెక్టర్ వి చెన్నకేశవరావు సభకు అధ్యక్షత వహిం చారు.విశ్రాంత ప్రొఫెసర్ బి. వేణుగోపాల్ మాట్లాడుతూ 22 సంవత్స రాలుగా సి ఆర్ ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో ఉంటూ, ఇక్కడి ప్రశాంత వాతావరణం వల్ల, ఆయన సతీ మణి డాక్టర్ రంగనాయకితో కలసి పలు గ్రంథాలు రచిం చగలిగామని చెప్పారు.ఈ సందర్భంగా సన్మానితులు మాట్లా డుతూ ఈ వృద్ధాశ్రమంలో నివసిస్తున్నందువల్ల తాము ఆయురారోగ్యాలతో ఉన్నామని, తమ జీవిత కాలం పెరుగుతున్నదని, ఫౌండేషన్ అందిస్తున్న సేవలను స్మరిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.సన్మానితుల కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు మాట్లాడుతూ సీఆర్ ఫౌండేషన్ అందిస్తున్న సేవ లను కొనియాడారు. తమ కుటుంబం కూడా అందిం చ లేని ఆప్యాయతలు, సౌకర్యా లను ఫౌండేషన్ కల్పిస్తు న్నం దుకు కృతజ్ఞతలు తెలియజేశారు.90 సంవత్సరాల పైబడిన వారిపై డాక్టర్ సరస్వతి తమ్మారెడ్డి తాన్యా రచిం చిన కవి తలు ఆశ్రమవాసి పి. భాస్కర రావు చదివి వినిపిం చారు.

## జూబ్లీహిల్స్ ఇన్చార్జిలుగా నియమితులైన కాంగ్రెస్ నేతలు.





**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 19 సమయం న్యూస్:** జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలుగా సీనియర్ నేతలు శుక్రవారం నియమితులయ్యారు. ఇందులో తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జరిపేటి జైపాల్. టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి. ఆర్ అండ్ బి చైర్మన్ మల్లి రెడ్డి రామ్ రెడ్డి. ప్రజా భవన్ లో ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్ లను సంయుక్తంగా కలిసి ఎన్నికల కార్యాచరణ గురించి చర్చించారు

## వాతావరణ మార్పుల ప్రభావం

# ఏటా కుండపోత వానలే!

- వాతావరణ మార్పులే కారణమంటున్న శాస్త్రవేత్తలు...
- మారిపోయిన రుతుపవనాల తీరు.. కొన్నిరోజులే భారీ వర్షపాతం...
- తెలంగాణలోనూ రికార్డు స్థాయిలో కురుస్తున్న వానలు



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 19 సమయం న్యూస్:** ఉత్తరాదిన అధిక వర్షాలు.. తూర్పు రాష్ట్రాల్లో లోటురుతుపవనాల కాలం వచ్చిందంటే చాలు గంటల వ్యవధిలోనే కుండపోతగా వర్షం కురవడం, ఊళ్లకు ఊళ్లు మునిగిపోవడం సాధారణంగా మారింది. ఇది ఈ ఒక్క ఏడాది సమస్య కాదని, గ్లోబల్ వార్మింగ్ కారణంగా ఇకపై ప్రతి ఏటా ఇలాంటి పరిస్థితులే ఎదురవుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.తెలంగాణలో గత రెండేళ్లుగా వర్షపాతం రికార్డులు బద్దలవుతున్నాయి. 2023 జులైలో ములుగు జిల్లా ఏటూరునాగారంలో ఒకేరోజు 64 సెం.మీ. వర్షం కురవగా, ఇటీవల కామారెడ్డి జిల్లాలో 55 సెం.మీ. వర్షపాతం నమోదైంది. గత నెల నుంచి రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో 10 నుంచి 20 సెం.మీ. వర్షం కొన్ని గంటల్లోనే కురుస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. గంటలో 10 సెం.మీ. కంటే ఎక్కువ వర్షం కురిస్తే దాన్ని 'క్లౌడ్ బరస్ట్'గా పిలుస్తారని, గత పదేళ్లుగా మన దేశంలో ఇలాంటి ఘటనలు గణనీయంగా పెరిగాయని నిపుణులు చెబుతున్నారు.భూతాపం పెరగడం వల్లే ఈ విపరీత వాతావరణ పరిస్థితులు ఏర్పడుతున్నాయని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. సముద్రాల ఉపరితల ఉష్ణోగ్రతలు పెరగడంతో నీరు ఎక్కువగా ఆవిరవుతోంది. అదే సమయంలో వేడెక్కిన గాలి, నీటి తేమను ఎక్కువ మోతాదులో నిల్వ ఉంచుకుంటోంది. ఈ అధిక తేమతో కూడిన గాలులే దట్టమైన మేఘాలుగా ఏర్పడి, ఒక్కసారిగా కుండపోత వర్షాలకు కారణమవుతున్నాయి.ఈ మార్పు కేవలం మన దేశానికే పరిమితం కాలేదు. వందేళ్లలో ఎన్నడూ లేనివిధంగా సహారా, సౌదీ అరేబియా లాంటి ఎడారి ప్రాంతాల్లోనూ భారీ వరదలు సంభవిస్తున్నాయి. మరోవైపు, వందల ఏళ్లుగా ఒకే క్రమపద్ధతిలో కురిసే నైరుతి రుతుపవనాల తీరు కూడా మారిపోయింది. కొన్ని రోజులు కుండపోతగా కురిసి, ఆ తర్వాత 20-25 రోజుల పాటు వర్షాల జాడే లేకుండా పోతోంది. ఈ సమయంలో ఉష్ణోగ్రతలు కూడా అధికంగా ఉంటున్నాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) గణాంకాలు చెబుతున్నాయి.పశ్చిమాసియాలో అధిక ఉష్ణోగ్రతల వల్ల ఏర్పడుతున్న అల్పపీడన గాలులు, ఇక్కడి నైరుతి రుతుపవనాలతో కలవడం వల్ల ఉత్తర భారతదేశంలో అతి భారీ వర్షాలు పడుతున్నాయని యూకేలోని యూనివర్సిటీ ఆఫ్ రీడింగ్ శాస్త్రవేత్త అక్షయ్ దేవరాస్ తెలిపారు. దీని ప్రభావం దక్షిణాదిపైనా ఉంటోందని ఆయన వివరించారు. ఈ ఏడాది సెప్టెంబర్ 17 నాటికి దేశవ్యాప్తంగా సాధారణం కంటే 8 శాతం అధిక వర్షపాతం నమోదు కాగా, ఉత్తరాది రాష్ట్రాల్లో ఇది 32 శాతం అదనంగా ఉంది. అయితే తూర్పు రాష్ట్రాల్లో మాత్రం 18 శాతం లోటు వర్షపాతం నమోదు కావడం గమనార్హం.

## పటాన్‌చేరులో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**- జిఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ**



**పటాన్ చెరు, సెప్టెంబర్ 19,(సమయం న్యూస్) :**పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు పటాన్ చెరు పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. జిఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో పటాన్ చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మార్కెట్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా ఘన విజయాన్ని సాధించిన గూడెం మహిపాల్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పాల్గొన్న వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పోరేటర్ పుష్ప నగేష్, రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, షకీల్, మైనార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచంలో మొదటిసారి 100 ఆవిష్కర్తలతో భేటీ కానున్న జర్నలిస్టులు

- స్టార్టప్‌లు, స్కేల్‌అప్‌లు తమ కథలను
- ప్రపంచానికి వేదికను వినియోగించుకోండి
- మంత్రి శ్రీధర్ బాబు పిలుపు...




**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 19 సమయం న్యూస్.:** హైదరాబాద్‌లో జరుగనున్న ఈ కార్యక్రమంలో దేశం నలుమూలల నుండి 100కిపైగా ఐటీ బీట్ జర్నలిస్టులు పాల్గొననున్నారు.తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రపంచ తెలుగు సమాచార సాంకేతిక మండలి అధ్యక్షుడు సందీప్ కుమార్ మక్తాల కలిసి 'పిచ్2ప్రెస్' పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 27, 2025న హైదరాబాదులోని ట్రైడెంట్ హోటల్‌లో జరుగనుంది. ప్రపంచంలోనే తొలిసారిగా జర్నలిస్టుల ముందు నేరుగా ఇన్నోవేటర్లు తమ అనుభవాలను చెప్పుకునే అవకాశం కల్పించిం దన్నారు ,పోస్టర్‌ను ఆవిష్కరించిన సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ స్టార్టప్‌లు ఎక్కువగా ఇన్వెస్టర్లకే ఫోకస్ చేస్తుంటారు. కానీ మీ అనుభవాలను ప్రపంచానికి చెబితేనే నిజమైన గుర్తింపు వస్తుంది.పత్రిక లేదా టీవీ కథనాలు మీ వ్యాపారాన్ని ఊహించని స్థాయికి తీసుకెళ్లగలదని పేర్కొన్నారు. అందుకే స్టార్టప్‌లు, స్కేల్‌అప్స్ తప్పక ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఇదే సందర్భంలో, మంత్రి తన స్వగ్రామమైన మంథని నియోజకవర్గంలోని ధన్వాడ గ్రామం డిజిటల్ గ్రామంగా మారిన సందర్భాన్ని ప్రస్తావిస్తూ, డిజిథాన్‌హోస్ట్ చేస్తున్న పనిని ప్రత్యేకంగా ప్రశంసించారు.పిచ్2ప్రెస్‌ఈవెంట్‌లో దేశం నలుమూలల నుండి 100 కంటే ఎక్కువ ఐటీ బీట్ జర్నలిస్టులు పాల్గొంటున్నారు. వీరంతా టెక్నాలజీ, స్టార్టప్‌లు ఇన్నోవేషన్ కవరేజ్‌లో నిపుణులు. ఇది 100 మంది ఇన్నోవేటర్లకు తమ అనుభవాలను మీడియా ముందు నేరుగా ప్రెజెంట్ చేసే అరుదైన అవకాశం మన్నారు.ఈ సందర్భంగాప్రపంచ తెలుగు సమాచార సాంకేతిక మండలిఅధ్యక్షుడు సందీప్ కుమార్ మక్తాల మాట్లాడుతూ, "పిచ్2ప్రెసఅనేది ఒక ఈవెంట్ మాత్రమే కాదు, ఇది ఒక ఉద్యమం. ఇన్నోవేషన్‌కు గొంతుక ఇవ్వడం, మంచి అనుభవాల ద్వారా వ్యాపారాన్ని వేగంగా ఎదిగించడమే మా లక్ష్యం. ఒక సారీ జర్నలిస్టులకు మీ అనుభవం నచ్చితే, అది మొత్తం దేశం దృష్టిని ఆకర్షించగలదు. జర్నలిస్టులు, ఇన్నోవేటర్లు ఇద్దరూ తప్పక ఈ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించుకోవాలన్నారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో డిజిథాన్ బృంద సభ్యులు భాగ్యలక్ష్మి వాకిటి, హేమా మారం, దీపిక జోషి, తేజస్విని, నితిన్య హర్కరా. ప్రకాష్ పాల్గొన్నారు.ఈవెంట్‌లో పాల్గొనాలనుకునే స్టార్టప్‌లు/ఇన్నోవేటర్లుtinyurl.com/pitch2press ద్వారా రిజిస్టర్ చేసుకోవచ్చని లేదా ౦91 80190 77575 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

# వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయనీ తనిఖీ నిర్వహించిన: జోగులాంబ జోన్- 7 DIG. LS. చౌహాన్ IPS.






**కోస్గి,మద్దూరు మండల్,సెప్టెంబర్,19-09(సమయం న్యూస్)**

శుక్రవారం రోజు జోగులాంబ జోన్ -7 DIG. LS. చౌహాన్ IPS వార్షిక తనిఖీల్లో భాగంగా నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి సర్కిల్ ఆఫీస్ ను తనిఖీ నిర్వహించారు. కోస్గి పోలీస్ స్టేషన్లో పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం సర్కిల్ ఆఫీస్ రికార్డులను పరిశీలించారు. అనంతరం మద్దూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ IPS, DIG గారికి పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి తగిన సలహాలు సూచనలు చేశారు. అనంతరం పోలీసు స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. పోలీస్ అధికారులు సిబ్బందితో మాట్లాడి వారు నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకుని వారి సమస్యలు ఉంటే నేరుగా తెలపాలని సూచించారు. ఈ సందర్భంగా DIG వారితో మాట్లా డుతూ పోలీస్ ఉద్యోగం ఎంతో బాధ్యతాయుతమైందని కష్టపడి బాగా పనిచేయలని తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని సూచించారు. పోలీసులు నూతన సాంకేతిక పరిజ్ఞానం పై ఎప్పటికపుడు అప్డేట్ కావాలని తెలిపారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. విధి నిర్వహణ ఎలాంటి సమస్యలు ఉన్న పై అధికారులకు తెలపాలని అన్నారు.అనంతరం నారాయణపేట జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయాన్ని వివిధ విభాగాలు అయినా %ాదీ, ణజ=దీ%, రికార్డులను, హెడ్ క్వాటర్స్ కు సంబంధించిన రికార్డ్స్, అడ్మిన్ స్టోర్ రికార్డ్స్, ఆయుధల రికార్డులను, %మీ% సెక్షన్ రికార్డులను, హోమ్ గార్డ్ రిజిస్టర్లను మరియు డాగ్ స్కాడ్ రికార్డులను వాటి రిజిస్టర్ లను పరిశీలించారు. తదుపరి నారాయణపేట సర్కిల్ ఆఫీస్,డీఎస్పీ కార్యాలయ రికార్డులను జిల్లా ఎస్పీ గారితో కలిసి తనిఖీ నిర్వహించారు. జిల్లాలో ప్రజా భద్రత నేరాల నియంత్రణ సిబ్బంది పనితీరు ఆధునిక సదుపాయాల వినియోగం వంటి అంశాల పై సమక్ష చేపట్టారు. రికార్డుల నిర్వహణ ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉండాలని, కార్యాలయాలలో (5%౦% ఇంప్లిమెంటేషన్ చేయాలని) రికార్డులను క్రమ పద్ధతిలో ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా DIG ఎస్పీ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమావేశమై క్రిమినల్ కేసులో దర్యాప్తు వేగం, పెండింగ్ కేసుల పరిష్కారం, మహిళలపై జరిగే నేరాలు, డ్రగ్స్ గంజాయి నియంత్రణ, సైబర్ క్రైమ్ లపై తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా పరిధిలో నిఘా వ్యవస్థ పటిష్టంగా ఉండాలని సూచించారు. అనంతరం DIG మాట్లాడుతూ... ప్రజలకు, పోలీసులు చేరువయ్యే విధంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ ని మరింత బలపేతం చేయాలని సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజల విశ్వాసం పొందేలా ప్రతి పోలీసు అధికారి కృషి చేయాలని తెలిపారు. ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ వారి సమస్యలకు సత్వర పరిష్కారం అందించే దిశగా కృషి చేయాలని తెలిపారు. జిల్లా పరిధిలో నేరాల నియంత్రణపై దృష్టి సారించి, నేరం చేసిన వ్యక్తులకు కచ్చితంగా శిక్ష పడుతుందని ప్రజలకు భద్రత భరోసా కల్పించాలని సూచించారు. జిల్లా పరిధిలో రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను హాట్ స్పాట్ లుగా గుర్తించి అక్కడ తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు.ఈ తనిఖీల్లో అదనపు ఎస్పి ఎండి రియాజ్ హూల్ హాక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ లు శివశంకర్, సైదులు, రామ్ లాల్, రాజేందర్ రెడ్డి, ఎస్సై లు బాలరాజు, విజయ్ కుమార్, రాముడు, నరేష్, పురుషోత్తం, సునీత, తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారం పరిధిలో ట్రాఫిక్ సమస్య

- ఆందోళన చెందుతున్న వాహనదారులు
- శాశ్వత పరిష్కారం కోసం బొల్లారం వాసుల ఆవేదన

**పటాన్ చెరు,జిన్నారం, సెప్టెంబర్ 19 (సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం పరిధిలో ఉన్న బొల్లారం మున్సిపాలిటీ "మినీ ఇండియా"గా ప్రసిద్ధి చెందింది. వివిధ రాష్ట్రాల నుంచి వలస వచ్చిన ప్రజలతో ఇక్కడి జనాభా క్రమంగా పెరుగుతోంది. పారిశ్రామిక, వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న బొల్లారం, రోజు రోజుకు ట్రాఫిక్ సమస్యలతో తీవ్రంగా అలమటిస్తోంది. ప్రధాన రహదారులు, సర్వీస్ రోడ్లు, కాలనీలు ఏ దారిన చూసినా వాహనాల రద్దీ పెరిగి ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం ఉద్యోగుల రాకపోకల సమయంలో వాహనాల క్యూలు కిలోమీటర్ల మేర కనిపిస్తున్నాయి.రహదారుల విస్తరణ లేకపోవడం, పార్కింగ్ సదుపాయాల కొరత, ట్రాఫిక్ సిగ్నల్స్ లేమి, రోడ్లపై గుంతలు,ఇవన్నీ కలిసివచ్చి పరిస్థితిని మరింత దారుణంగా మార్చుతున్నాయి. స్కూల్ బస్సులు, కార్మికుల బస్సులు, లారీలు, ఆటోలు, రెండు చక్రవాహనాలు ఒకే సమయంలో రోడ్డుపై దూసుకెళ్లడంతో అల్లకల్లోల పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఫలితంగా వాహనదారులు గంటల తరబడి ట్రాఫిక్‌లో ఇరుక్కుపోతున్నారు.ప్రజలు చెబుతున్నట్లుగా, బొల్లారంలో



పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యపై అధికారులు ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా పరిశ్రమల వాహనాలు రద్దీ సమయాల్లోనే రాకపోకలు జరపడం వల్ల మరింత సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు తగినంతగా మోహరించకపోవడం, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ సమస్య రోజురోజుకు అధికమవుతోందని వారు వ్యాఖ్యానిస్తున్నారు .ప్రజలు కోరుకుంటున్నది ఒకే ఒక్కటి ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం. రహదారుల విస్తరణ, కొత్త బైపాస్ రోడ్ల నిర్మాణం, వాహనాల కదలికకు తగిన విధంగా సిగ్నల్స్ ఏర్పాటు, పార్కింగ్ స్థలాల ఏర్పాటు, ట్రాఫిక్ సిబ్బంది పెంపు వంటి చర్యలు తక్షణమే చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే భవిష్యత్తులో బొల్లారం రహదారులపై ప్రయాణం కష్టసాధ్యమవుతుందని హెచ్చరిస్తున్నారు.

# బిజెపి సీనియర్ నాయకుడు బిక్షపతి మృతి



**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 19:** గజ్వేల్ మండలం జాలిగామ గ్రామ బిజెపి సీనియర్ నాయకులు బండారి బిక్షపతి గారు గుండెపోటుతో నేటి ఉదయం మరణించారు..బిక్షపతి గారు ఆర్ఎస్ఎస్ లో పనిచేస్తూ గ్రామంలో శాఖ నిర్వహించారు బిజెపిలో కూడా పనిచేశారు విషయం తెలిసిన బిజెపి గజ్వేల్ మండల నాయకులు తలకొంతా పోగుచేసుకుని బిక్షపతి గారి అంతక్రియలను నిర్వహించడం జరిగింది బిక్షపతి పార్థివ దేహం పై బిజెపి జెండా కప్పి నివాళులు అర్పించడం జరిగింది ఈ అంతిమయాత్రలో గ్రామ ప్రజలు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు,బిజెపి గజ్వేల్ మండల నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది...

# సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పెండింగ్ భూ సేకరణ పనులు వెంటనే పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, సెప్టెంబర్ 19 :( సమయం న్యూస్ ) :** జిల్లాలో యుద్ధప్రాతిపదికన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తికి పెండింగ్ భూ సేకరణ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీతారామ ఎత్తిపోతల పథకంపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి సంబంధిత ఇరిగేషన్, రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులతో సమీక్షించారు. సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నీటిపారుదల శాఖ ఎస్ఈ పూర్తి స్థాయిలో వివరించారు.

ఏడు లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే ముఖ్యమైన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు భూ సేకరణ, అటవీ సమస్యల వల్ల వేగంగా జరగడం లేదని, పనులు వేగవంతం చేయాలని, సీతారామ ఎత్తిపోతల పథకం పనులు ఆలస్యం కావడానికి గల ముఖ్యమైన కారణాలపై ఫోకస్ పెట్టి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ సేకరణకు సంబంధించి చెల్లింపులు డిప్యూటీ సీఎం, సహకారంతో సకాలంలో పూర్తి చేస్తామని అన్నారు. యాతాలకుంట ద్వారా జనవరి నాటికి నీరు విడుదల చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, దీనికి సంబంధించి అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. యాతాలకుంట వద్ద పనులు పూర్తి చేస్తే సత్తుపల్లి నియోజక వర్గానికి గోదావరి జలాలు చేరతాయని అన్నారు.సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించి ఖమ్మం జిల్లా నుంచి 507 ఎకరాల అటవీ భూమి బదులుగా ప్రత్యామ్నాయ భూముల కేటాయింపు చేపట్టాలని, ప్యాకేజి 13 పరిధిలో చేపట్టనున్న 10 కిలోమీటర్ల కాలువ నిర్మాణానికి అవసరమైన 167 ఎకరాల పట్టా భూముల అవార్డు పాస్ చేసి నెల రోజుల లోపు భూ బదలాయింపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్యాకేజి 14 పరిధిలో పబ్లిక్ నోటిఫికేషన్ దశలో ఉన్నవాటికి 3 నెలల్లో అవార్డు పాస్ చేయాలని, 6 ఎకరాల భూ సేకరణ వారం రోజులలో పూర్తి చేయాలని అన్నారు. ప్యాకేజి 16 పెండింగ్ భూ సేకరణ 7 రోజుల్లో పూర్తి కావాలని, యుద్ధ ప్రాతిపదికన ఈ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం సంబంధించి ఖమ్మం జిల్లాలో డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రతిపాదనలు ఫైనల్ చేయాలని అన్నారు. డిస్ట్రిబ్యూటర్ కాల్వల భూ సేకరణ సర్వే పనుల నిమిత్తం సర్వేయర్లను డిప్యూటేషన్ పై తీసుకొని రావాలని, అదనపు బృందాలు ఏర్పాటు చేసి సర్వే వేగంగా 20 రోజులలో పూర్తి చేయాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పనుల పురోగతిని ఇకనుంచి ప్రతి 15 రోజులకు ఒకసారి రివ్యూ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. సమావేశంలో నీటిపారుదల శాఖ కొత్తగూడెం ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, తహసిల్దార్ లు , నీటిపారుదల శాఖ అధికారులు, ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# నల్లకుంటను పరిశీలించిన రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు



**పటాన్ చెరు, గుమ్మడిదల, సెప్టెంబర్ 19,(సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు గ్రామ పరిసరాల్లో గల నల్లకుంటలో రసాయన మిశ్రమ మలిన జలాలను, పరిశ్రమలు వదిలిన విషయం పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారింది. పరిశ్రమల నిర్లక్ష్యం కారణంగా చెరువు నీరు పూర్తిగా కలుషితమై దుర్వాసనతో పాటు పర్యావరణ సమస్యలు మరింత పెరుగుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. నల్లకుంట పరిసర ప్రాంతాల్లో గల వ్యవసాయ భూములు పూర్తిగా రసాయనాలతో నిండి పాడైపోయాయని రైతుల ఆవేదన చెందుతున్నారు.ఈ నేపథ్యంలో శుక్రవారం స్థానిక ఎమ్మార్వో పరమేశ్, గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్ దశరథ్, ఇరిగేషన్ శాఖాధికారులు కలిసి నల్లకుంటను సందర్శించారు. కాలుష్యం తీవ్రతను ప్రత్యక్షంగా పరిశీలించిన అధికారులు పరిశ్రమల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. చెరువులోకి మలిన జలాలు విడుదల చేసిన పరిశ్రమలపై తక్షణమే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సంబంధిత పరిశ్రమలకు నోటీసులు జారీ చేసి, పర్యావరణ పరిరక్షణ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గ్రామస్తులకు నష్టాలు కలగకుండా నిరంతర పర్యవేక్షణ చేపడతామని అధికారులు భరోసా ఇచ్చారు. అలాగే భవిష్యత్తులో మలిన జలాలను విడుదల చేస్తే శాసనపరమైన చర్యలతో పాటు ఆ పరిశ్రమల పనులను నిలిపివేస్తామని హెచ్చరించారు. అధికారులు స్పందించడంతో గ్రామస్తులు కొంత ఉపశమనం పొందినప్పటికీ, శాశ్వత పరిష్కారం కోసం పరిశ్రమలపై కఠిన నియంత్రణలు ఉండాలని కోరుతున్నారు.ఈ ఘటనతో మరోసారి పారిశ్రామిక ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంత ముఖ్యమో స్పష్టమవుతోంది.

20-09-25 Samayam_Layout 1 9/20/2025 3:01 AM Page 8



# నల్లమల బిడ్డను అంటావు

## అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పడావ్ పెట్టావు.

- ఆల్మట్టి ఎత్తు పెంచితే తెలంగాణ ఎడారే.
- చంద్రబాబుకు గురు దక్షిణగా తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు.
- రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగిన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు.



**హైదరాబాద్ సెప్టెంబర్ 19( సమయం న్యూస్):** ఈ నెల 28న అచ్చంపేటలో జరిగే కె.టి.ఆర్ పబహిరంగ సభ సభా స్థలి,కార్యాచరణ ప్రణాళిక పర్యవేక్షించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గారు పాత్రికేయ సమావేశములో మాట్లాడుతూ సి .ఎం రేవంత్ రెడ్డి చంద్రబాబు ప్రతినిధిగా పని చేస్తూ సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేస్తూ ఆంధ్రా ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారని దుయ్యబట్టారు.
కె.సి.ఆర్ గారి ప్రభుత్వం కృష్ణా,గోదావరికి వచ్చే వరద ప్రతిఒక్క నీటి బొట్టును ఒడిసిపట్టి సాగు నీరు అందించిందని కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వరదలు వచ్చిన 45రోజుల పాటు నీళ్లను సముద్రం పాలు జేసిందని వాపోయారు. కర్ణాటక ప్రభుత్వం బ్రిజేష్ ట్రిబ్యునల్ తీర్పును ధిక్కరిస్తూ ఆల్మట్టి డ్యాం ఎత్తు సముద్ర మట్టానికి 519మీటర్ల నుండి 524 మీటర్లకు పెంచడానికి 70వేల కోట్లతో ఒక లక్షా 20వేల ఎకరాలకు సాగునీరు అందించాలని కుట్రలు పన్నుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం ఎవరి ప్రయోజనాలకోసం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిజంగా నీవు నల్లమల బిడ్డవు అయి-ంతే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగమైన 75వేల ఎకరాలకు నీళ్లు అందించే అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ ఎందుకు పడావ్ పెట్టావు అని ప్రశ్నించారు.అదేవిధంగా బల్మూర్ రిజర్వా యర్ ,మున్నానూరు చెన్న కేశవ రిజర్వాయర్ ఎందుకు పూర్తి చేస్తలేవు అని విమర్శించారు. గతములో ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు పూర్తి చేస్తుంటే కేసులు వేసి అడ్డుకున్నది మీరు కాదా ప్రజలు మీకు అధికారం ఇచ్చి తప్పు చేశామని బాధపడుతున్నారని ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని అసంపూర్తిగా ఉన్న ఎత్తిపోతల పథకాలు,రిజర్వాయర్లు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అచ్చంపేటలో కె.టి.ఆర్ గారి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## వికలాంగుల సంఘం మండల అధ్యక్షులుగా ప్రభాకర్.



**రాయపోల్,సెప్టెంబర్19:**వికలాంగుల హక్కుల పోరాట సమితి రాయపోల్ మండల అధ్యక్షుడిగా మండల కేంద్రం రాయపోల్ గ్రామానికి చెందిన ప్రభాకర్ ను నియమించినట్లు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాకర్ కు శుక్రవారం నియామక పత్రం అందజేశారు.అనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో వికలాంగుల సంఘం మండల అధ్యక్షునిగా నియమించిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు రవికి,మండల కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాయపోల్ మండలంలోని వికలాంగుల హక్కుల పోరాట సమితి బలోపేతానికి కృషి చేస్తానని, మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేస్తానని చెప్పారు. వికలాంగుల సంఘం మండల ఉపాధ్యక్షులుగా కుమ్మరి యాదగిరి ప్రధాన కార్యదర్శిగా సొక్కం నర్సింలు, కార్యదర్శిగా ఆరేపల్లి రాజు,కోశాధికారిగా గట్టు బిక్షపతి,అధికార ప్రతినిధిగా పఠాన్ అలీ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అరికెల సత్తయ్య,సలహాదారులు కుమ్మరి స్వామి,ఇప్ప నారాయణ,సభ్యులు తుప్పతి మల్లేశం,రామొల్ల బిక్షపతి,స్వామి,అరిగే యాదయ్య,ఇప్ప రాములు తదితరులు పాల్గొన్నారు.

## బొల్లారం మున్సిపాలిటీలో స్వచ్ఛత హి సేవ మహోత్సవం



**పటాన్ చెరు, జిన్నారం, సెప్టెంబర్ 19(సమయం న్యూస్) :** స్వచ్ఛత హి సేవ మహోత్సవం కార్యక్రమం లో భాగంగా ఈ రోజు బొల్లారం మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ పి. వీరేందర్ మున్సిపాలిటీలో జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. స్థానిక ప్రజలకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పిస్తూ శుభ్రత ప్రాముఖ్యతను వివరించారు.తదనంతరం కార్యాలయంలో అన్ని సెక్షన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పారిశుధ్య పనులు, ఇంటి పన్నులు వసూలు, కొత్త అసెస్మెంట్లు, భువన్ డివిజన్, ఇంజనీరింగ్ విభాగం ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులు, పెండింగ్ పనులు మరియు పూర్తి చేయాల్సిన పనులపై సమీక్ష జరిపారు. అలాగే టౌన్ ప్లానింగ్ విభాగం ఎల్ఆర్ఎస్, ఎస్టాబ్లిష్మెంట్ విభాగం సిబ్బంది హాజరు, ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ, అకౌంట్స్ సెక్షన్ పనితీరు, హెచ్ఎమ్డబ్ల్యూఎస్ ద్వారా త్రాగునీటి సరఫరా మరియు కనెక్షన్లపై వివరాలు సమీక్షించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో బొల్లారం మున్సిపాలిటీ 88% ఆస్తి పన్నులు వసూలు చేయడాన్ని ప్రశంసించారు. సి అండ్ డి ఎం ఏ రూ.74 లక్షల పర్ఫామెన్స్ గ్రాంట్ మంజూరు చేసినట్లు స్పెషల్ ఆఫీసర్ మరియు మున్సిపల్ కమిషనర్ శ్రీ బి. కిషన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ శ్రీ సత్యనారాయణ, ఏఈ శ్రీ కిష్టయ్య, మేనేజర్ శ్రీ జి. మల్లికార్జున స్వామి, రెవెన్యూ ఆఫీసర్ శ్రీ టి. నర్సింలు, సీనియర్ అకౌంటెంట్ శ్రీకాంత్, డి ఎం సి మల్లేశ్వరి, వార్డు ఆఫీసర్స్, సానిటరీ ఇన్స్పెక్టర్, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## జిన్నారం లో రక్తదాన శిబిరం



**పటాన్ చెరు,జిన్నారం సెప్టెంబర్ 19(సమయం న్యూస్) :**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదినం సందర్భంగా సేవా పక్షం (సేవా పక్వాడ్)లో భాగంగా జిన్నారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మండల బిజెపి అధ్యక్షులు కొత్తకాపు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు గోదావరి అంజి రెడ్డి హాజరై, యువకులు చూపిన సేవా భావాన్ని అభినందించారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. రక్తదానం చేసిన యువకులకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాపరెడ్డి, సీనియర్ నాయకులు కురుపల్లి నర్సింగరావు, వంగేటి రాజిరెడ్డి, పూడూరి సుధాకర్, నల్లగండ్ల అశోక్ కుమార్, మద్దూరి రాజు, మండల ప్రధాన కార్యదర్శులు మద్దూరి మాణిక్యం, ఠాగూర్ రమణాసింగ్, మండల ఉపాధ్యక్షులు సిహెచ్. వెంకటేష్, కమ్మరి కృష్ణ, ఎరుపుల వీరేష్, బయన్న మహేష్, దుబ్బ శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ ఎం. మహేష్, పలనాటి శ్రీనివాస్, భవాని శ్రీనివాస్, శక్తికేంద్ర ఇంచార్జ్ పటేల్ బాలయ్య, కొరివి దేవేందర్, రాము షాడో, ఆది శేఖర్, పద్మారావు, బాజా రమేష్, సుధాకర్ గౌడ్, బూత్ అధ్యక్షులు బుక్క బిక్షపతి, లడ్డు ప్రవీణ్, ఈ రాజు, ఠాగూర్ వికాసింగ్, ఠాగూర్ భవానిసింగ్, వడ్ల సత్యనారాయణ, గంగు లక్ష్మణ్, కొరివి రమేష్, పి. అశోక్, సత్యనారాయణ, అశోక్ నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.సేవా పక్షం లో భాగంగా నిర్వహించిన విజయవంతంగా ముగిసింది.

## బాలిక అదృశ్యం



**పటాన్ చెరు,జిన్నారం, సెప్టెంబర్ 19(సమయం న్యూస్) :**బాలిక అదృష్టమైన సంఘటన బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బొల్లారం సిఐ రవీందర్ రెడ్డి కథనం ప్రకారం సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీనగర్ లో నివసిస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన రాజన్ దాస్ కూతురు శివాని కుమారి(13) బొల్లారం వైఎస్ఆర్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతుంది. గురువారం సాయంత్రం ఇంట్లో తమ్ముడు చెల్లెలితో గొడవపడి ఇంట్లో నుండి వెళ్లిపోయింది ఆమె గురించి బొల్లారం మల్లంపేట్ బాచుపల్లి ప్రాంతాల్లో బతికిన రాజకీయ లభించలేదు. తండ్రి రాజేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రవీందర్ రెడ్డి తెలిపారు ఏదైనా ఆచూకీ తెలిసిన వారు బొల్లారం పోలీస్ స్టేషన్ తెలియజేయాలని వారు సూచించారు.

## ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




**భద్రాద్రి కొత్తగూడెం , సెప్టెంబర్ 19 : ( సమయం న్యూస్ )** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ లతో సమీక్షించారు. ఐడిఓసి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈ వీసిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూలి ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 డేటాతో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.ఎస్.ఐ.ఆర్. 2002, ప్రస్తుత ఓటరు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లకు సంబంధించి ఎన్నికల కమీషన్ నిర్దేశించిన ప్రొఫార్మా ప్రకారం రిపోర్టు తయారు చేయాలని, ఎస్.ఐ.ఆర్. సంబంధించి డెస్క్ వర్క్ సెప్టెంబర్ 24 నాటికి పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలో ఎస్.ఐ.ఆర్. సంబంధించి డెస్క్ వర్క్ పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, కొత్తగూడెం ఆర్డిఓ మధు, ఎలక్షన్ సూపర్డెంట్ రంగ ప్రసాద్, ఏఈఆర్వోలు ధారా ప్రసాద్, పుల్లయ్య, తదితరులు మరియు ఎన్నికల నిర్వహణ సిబ్బంది నవీన్ పాల్గొన్నారు.

## కేటగిరీల వారిగా ఓటర్ల వివరాలను సెప్టెంబర్ 24 లోపు నివేదికలను సమర్పిస్తామని

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు.






**వికారాబాద్, సెప్టెంబర్,19-09(సమయం న్యూస్) :**శుక్రవారం ఓటరు జాబితా కేటగిరీలపై చేపట్టాల్సిన విధివిధానాలపై జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, తాహేసిల్దార్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తూ పలు సూచన చేశారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లాలో ఎన్నికల ప్రక్రియపై, ఓటరు జాబితాలు, పోలింగ్ కేంద్రాలు, కేటగిరీల వారిగా చేపడుతున్న అంశాలపై ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి, అడిషనల్ సీఈవో లోకేష్ కుమార్ లకు వివరించారు. 2002 ఓటరు జాబితాను ఆధారంగా తీసుకొని 2025 వరకు నాలుగు కేటగిరీలుగా డేటాను పూర్తి చేసేందుకు పనులు చేపట్టడం జరిగిందని గడువులోగా పూర్తి సమాచారాన్ని కేటగిరీల వారిగా సమాచారాన్ని రూపొందించి 2026 ఎస్ఐఆర్ కు సమర్పిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ మంగీలాల్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నైమత్ అలీ, తాసిల్దార్ లు లక్ష్మీనారాయణ, రవీందర్ లు పాల్గొన్నారు.

## జిన్నారం గురుకుల పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు




**పటాన్ చెరు,జిన్నారం సెప్టెంబర్ 19,(సమయం న్యూస్) :**జిన్నారం మండలంలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో శుక్రవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. దసరా సెలవుల కారణంగా ముందుగానే ఈ సంబరాలను నిర్వహించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థులు పలు రకాల పుష్పాలతో బతుకమ్మను సుందరంగా అలంకరించి గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు కలసి ఆటపాటలతో బతుకమ్మ ఆడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించారు. తర్వాత బతుకమ్మలను స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ వెంకటయ్య మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలు విద్యార్థుల్లో సమైక్యత, సహకారం, మానసిక వికాసాన్ని పెంపొందించడంలో దోహదం చేస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పండుగను జ్ఞాపకాలుగా నిలిపారు.

## గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయండి




- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ సెప్టెంబర్19(సమయం న్యూస్).:** జిల్లాలోని అటవీ, గిరిజన ప్రాంతాల పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన అంశాలపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్, రహదారులు, భవనాల శాఖల ద్వారా మంజూరైన పనులపై సమగ్ర సమీక్ష జరిపారు. ఇప్పటికే చేపట్టిన పనుల పురోగతిని, అటవీ అనుమతుల మంజూరు స్థితిని వివరంగా అధికారుల వద్ద నుండి తెలుసుకున్నారు. అటవీ ప్రాంతాల్లో ప్రాజెక్టులు అమలు చేయడంలో ఎదురవుతున్న సమస్యలను అధిగమించేందుకు సమన్వయం అవసరమని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా రెవెన్యూ, అటవీ శాఖలు కలసి జాయింట్ సర్వే చేపట్టి, భూవివాదాలు లేకుండా పనులను పూర్తి చేయాలని సూచించారు. అలాగే స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ సర్వే, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో సర్వే చేపట్టాలని, అభివృద్ధి పనుల పర్యవేక్షణ వంటి అంశాలపై చర్యలు తీసుకోవాలని సూచించారు.. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఎఫ్ఓ నాగినిబాను, బైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

20-09-25 Samayam_Layout 1 9/20/2025 3:01 AM Page 9



# సంగారెడ్డి జైలులో గంజాయి దొరక్క ఖైదీల వీరంగం

**సంగారెడ్డి సెప్టెంబర్19( సమయం న్యూస్) :** గాజు పెంకులతో ఒళ్ళంతా గాట్లు పెట్టుకుని, అవే గాజు పెంకులు మింగి ఆత్మహత్య చేసుకుంటామని బెదిరింపులు.సంగారెడ్డి జిల్లా లోని జైలుకు హత్యాయత్నం కేసులో రిమాండ్ ఖైదీలుగా వచ్చిన ఇద్దరు నిందితులు.గంజాయి బానిసలుగా జైలుకు వచ్చి, గోడ గడియారం బ్యాటరీ, పెన్ను మూతను మింగేసి, గాజు పెంకులు తిన్నామని కడుపు నొప్పిగా ఉందని జైలు అధికారులకు తెలిపిన ఖైదీలు.దీంతో, వారిని సంగారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించగా, అక్కడ వైద్యం చేసుకునేందుకు నిరాకరించి, వైద్యులను, సిబ్బందిని దూషించడంతో వారిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించిన జైలు అధికారులు.ఉస్మానియా ఆసుపత్రిలో మరింత గొడవ చేస్తూ, ఆసుపత్రి మంచాన్ని విరగొట్టి, విరిగిన మంచం ముక్కతో అద్దాలు పగలకొట్టి, దగ్గరికి వస్తే గాజు పెంకులు మింగేస్తామని, వైద్యులను, పోలీసులను బెదిరించిన ఖైదీలు.వారి మానసిక పరిస్థితి బాగా లేదని ఎర్రగడ్డ ఆసుపత్రికి తరలించగా, మానసిక పరిస్థితి బాగానే ఉందని తెలియడంతో గాంధీ ఆసుపత్రికి తరలించిన పోలీసులు.ఎట్టకేలకు గాంధీ ఆసుపత్రిలో ఎక్స్రే తీసి, గడియారం బ్యాటరీ, పెన్ను మూత మింగేశారని తేల్చి, వైద్యం చేసి




డిశ్చార్జ్ చేసిన ఆసుపత్రి సిబ్బంది.గంజాయికి బానిసలుగా మారి నిత్యం ఏదో ఒక నేరం చేస్తుంటారని, వారిని అదుపు చేయడం చాలా కష్టమవుతుందని వాపోతున్న జైలు అధికారులు.

# బొల్లారం ప్రధాన రహదారి ముంపు నుంచి విముక్తి కల్పించాలి

- బొల్లారం పట్టణ బీజేపీ అధ్యక్షులు ఆనంద్ కృష్ణారెడ్డి



**పటాన్ చెరు,జిన్నారం, సెప్టెంబర్ 19(సమయం న్యూస్ ) :**సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీలో ప్రధాన రహదారి చిన్నపాటి వర్షానికే ముంపుకు గురై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐడిఎ బొల్లారం నుంచి పట్టణంలోకి వచ్చే రహదారి పై నీరు నిల్వ ఉండడం వల్ల వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని ఆయన తెలిపారు.ముఖ్యంగా పరిశ్రమలకు పనిచేయడానికి వెళ్తున్న మహిళలు, పురుషులు నడుచుకుంటూ వెళ్లే సమయంలో మరింత ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.పరిశ్రమలు, ప్రజల నుంచి పెద్ద మొత్తంలో పన్నులు వసూలు చేస్తున్నప్పటికీ, ప్రజలకు అత్యవసరమైన రహదారిని సక్రమంగా నిర్మించడంలో అధికారులు విఫలమవుతున్నారని ఆనంద్ కృష్ణారెడ్డి విమర్శించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకుని రహదారి పనులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీజేపీ పార్టీ తరపున మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

# ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన క్రైస్తవ మైనారిటీలు సద్వినియోగం చేసుకోవాలి

● రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కమిషన్ చైర్మన్ దీపక్ జాన్ పిలుపు.

**నిర్మల్ సెప్టెంబర్ 19( సమయం న్యూస్) :** శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో క్రైస్తవ మైనారిటీల సమస్యలపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సమక్షంలో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని క్రైస్తవులు అభివృద్ధి సాధించాలని అన్నారు. జిల్లాలోని ఆయా నియోజకవర్గాలలో చర్చి నిర్మాణాల కోసం స్థలాల కేటాయింపు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, క్రైస్తవుల కుల, వివాహ ధ్రువీకరణ పత్రాల మంజూరు, సమాధుల కోసం స్థలాల కేటాయింపు తదితర అంశాల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్రైస్తవ మైనారిటీల సమస్యల పరిష్కారానికి తగిన సిఫారసులు ప్రభుత్వానికి పంపుతామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్రైస్తవ మైనార్టీల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన క్రైస్తవులకు ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందేలా సంబంధిత శాఖాధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. చర్చి, కమ్యూనిటీ హాల్ నిర్మాణ అనుమతుల విషయంలో అవసరమైన చర్యలు



చేపడతామని కలెక్టర్ స్పష్టం చేశారు. అంతకు ముందు క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్లు తమ సమస్యలను కమిషన్ చైర్మన్ కు వివరించారు. అనంతరం కలెక్టర్, చైర్మన్ ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, అసోసియేట్ పాస్టర్లు, జిల్లా స్థాయి క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం షోకాజ్ నోటీసుల ఆదేశం



**కామారెడ్డి, సెప్టెంబర్ 19(సమయం న్యూస్) :** కామారెడ్డి పట్టణంలో మున్సిపల్ సిబ్బందిపై కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సీరియస్‌గా వ్యవహరించారు. తన ఆదేశాలను బేఖాతరు చేస్తూ పారిశుద్ధ్య కార్యక్రమాల్లో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు మున్సిపల్ సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డిని ఆదేశించారు.

కామారెడ్డి మున్సిపాలిటీలోని 15వ వార్డులో వినాయక నగర్ కాలనీలో అధిక వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మతు పనులను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వర్షాల ప్రభావంతో దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీలు పునరుద్ధరణ కోసం ఎస్డీఆర్ఎఫ్ నిధుల కింద మంజూరైన పనులను వెంటనే పూర్తి చేయాలని ఇంతకుముందే అధికారులను కలెక్టర్ ఆదేశించారు.సమయానికి పనులు పూర్తి కాకపోవడంతో కలెక్టర్ సంబంధిత ఏరియా సానిటరీ జవాన్, సానిటరీ ఇన్‌స్పెక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 24 గంటల్లో వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసులు జారీ చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు.ఈ తనిఖీల్లో మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, మున్సిపల్ ఇంజినీర్, అసిస్టెంట్ ఇంజినీర్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు

# డిఫాల్ట్ మిల్లర్ల ఆస్తులు జప్తు

● మాధురి, అదనపు కలెక్టర్.




**సంగారెడ్డి సెప్టెంబర్ 19( సమయం న్యూస్) :** ఖరీఫ్ 2024 -25 % 2024-25 రబీ సీజన్ సిఎంఆర్ పూర్తి చేయని మిల్లర్లపై రెవెన్యూ రికవరీ చట్టం అమలు. పౌరసరఫరాల శాఖ అధికారులు, డిప్యూటీ తహసిల్దార్లు, రైస్ అదనపు కలెక్టర్ సమీక్ష. జిల్లాలో సీఎంఆర్ అందించడంలో విఫలమైన డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ను అమలుచేసి ఆస్తులు జప్తు చేయాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సంగారెడ్డి కలెక్టరేట్ లో ఖరీఫ్ 2024-25 %ఢ% 2024-25 రబీ సీజన్లకు సంబంధించి సీఎంఆర్ (కస్టమ్ బిల్లింగ్ రైస్) సరఫరాలపై పౌరసరఫరాల శాఖ అధికారులు, డిప్యూటీ తహసిల్దార్ లు,రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడారు. జిల్లాలో సీఎంఆర్ అందించడంలో విఫలమైన డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ను కఠినంగా అమలు చేయాలని పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసిల్దార్లకు అదనపు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు . ఇప్పటివరకు డిఫాల్ట్ మిల్లర్ల పై తీసుకున్న చర్యలు వాటికి సంబంధించిన బకాయిల మొత్తం ఇప్పటికీ రికవరీ చేసిన వివరాలను ఒక్కో మిల్లు వారిగా అదనపు కలెక్టర్ సమీక్ష జరిపారు. డిఫాల్ట్ మిల్లర్ల ఆస్తులను జప్తు చేయడంతో పాటు అవసరమైతే వాటిని వేలం చేసి సీఎంఆర్ ధాన్యం నిధులు రాబట్టేలా చర్యలు చేపట్టాలని ఆమె అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సీఎంఆర్ నిధులు పూర్తిస్థాయిలో రికవరీ కావడం తప్పనిసరి అని ఈ ప్రక్రియలో ఇటువంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదన్నారు. ఇకపై ప్రతి వారం ప్రతి డిప్యూటీ తహసిల్దార్ తమ పరిధిలోని రైసుమిల్లర్ల నుండి సీఎంఆర్ రికవరీ పై సమీక్ష నిర్వహించి ప్రగతి నివేదికను అందజేయాలని ఆదేశించారు. రానున్న ఖరీఫ్ సీజన్ 2025 - 26 కు సంబంధించి రైస్ మిల్లర్లు తప్పనిసరిగా బ్యాంకు గ్యారంటీలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. సమయానికి సీఎంఆర్ డెలివరీలో పూర్తిచేసి ప్రభుత్వ నిధులను రక్షించే విధంగా కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్ , డి సి ఎస్ ఓ బాలసరోజ , పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తాసిల్దారులు జిల్లాలోని రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# న్యాయవాదులపై దాడులు పెరుగుతున్నాయి - రక్షణ కోసం ప్రత్యేక చట్టం అవసరం

● నాంపల్లి బార్ అసోసియేషన్




**హైదరాబాద్ సెప్టెంబర్ 19( సమయం న్యూస్).:** న్యాయవాదుల రక్షణ ప్రభుత్వాల బాధ్యత అని న్యాయవాదులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ న్యాయం అందించేందుకు కృషి చేస్తున్న న్యాయవాదులకే రక్షణ కరువవుతోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇటీవల కాలంలో న్యాయవాదులపై జరుగుతున్న దాడుల సంఖ్య విపరీతంగా పెరిగిపోతుండటం తమకు తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, ఈ సంఘటనలు న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్న వారికి తీవ్ర నిరుత్సాహాన్ని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. తాజాగా మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలో న్యాయవాదిపై జరిగిన దాడికి నిరసనగా నాంపల్లి క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు రవి కిషోర్, ప్రధాన కార్యదర్శి రమణ గౌడ్ మాట్లాడుతూ"దాడులను అరికట్టే విషయంలో ప్రభుత్వాలు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయనీ ప్రశ్నించారు ....? ఇలాంటి వరుస ఘటనలు న్యాయవాద వృత్తిని క్లిష్టం చేస్తున్నాయన్నారు. న్యాయవాద కుటుంబ సభ్యులు కూడా ఈ దాడుల మూలంగా తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారన్నారు. తాము ఈ దాడులకు భయపడేది లేదుగాని, ఈ పరిస్థితులు ఏ మాత్రం అంగీకారయోగ్యం కావు" అని వ్యాఖ్యానించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు తీసుకొని న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో తమ హక్కుల కోసం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అసోసియేషన్ నాయకులు స్పష్టం చేశారు.నిరసన కార్యక్రమం లో బార్ అసోసియేషన్ సభ్యుల తో పాటు న్యాయవాదులు నాగేందర్ , గంప వెంకటేశం, నరేంద్రుల అమర్ గుప్త, హనీఫ్ ఖాన్, రవీందర్ , చంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు.



**రాయపోల్,సెప్టెంబర్19:** పనులు ముగించుకొని ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో గుర్తులేని వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు ఆయన సంఘటన మండల కేంద్రం రాయపోల్ శివారులో చోటుచేసుకుంది. స్థానికులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రం రాయపోల్ గ్రామానికి చెందిన బైండ్ల రఘురాములు వివిధ అవసరాల నిమిత్తం ద్విచక్ర వాహనంపై గజ్వేల్ కి వెళ్లారు. రాత్రి పనులు ముగించుకొని ఇంటికి తిరిగి వస్తుండగా రాయపోల్ శివారు కేజీబీవీ నూతన పాఠశాల భవనం వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని కాలు పూర్తిగా విరిగిపోయి,తీవ్ర గాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు వెంటనే అక్కడికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు చికిత్స కోసం 108 వాహనం ద్వారా గజ్వేల్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# కొత్త గ్రామ పాలన అధికారులకు నియామక పత్రాలు అందజేసిన- తాహేసిల్దార్ దీపక్ శ్యామ్సన్




**కొడంగల్, సెప్టెంబర్,19-09(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ తహశీల్దార్ దీపక్ శ్యామ్సన్ కొత్త గ్రామ పాలన అధికారులకు నియామక పత్రాలు అందజేశారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో వారికి నియామక పత్రాలు అందించి మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలతో మమేకమై పనిచేయాలన్నారు.

20-09-25 Samayam_Layout 1 9/20/2025 3:01 AM Page 10



# హెచ్ఎండీఏ కు షాక్

• బాచుపల్లి ప్లాట్ల వేలంలో ఒక్క ప్లాటు కూడా అమ్ముడుపోని వైనం




**హైదరాబాద్ సెప్టెంబర్19( సమయం న్యూస్) :** అత్యధికంగా గజం రూ. 70,000 నిర్ణయించడం తోనే స్పందించని వినియోగదారులుహైదరాబాద్-బాచుపల్లిలో తమ సంస్థకు చెందిన 70 ప్లాట్లు వేలం వేయగా, ఒక్కటి కూడా అమ్ముడు పోకపోవడంతో షాకైన హెచ్ఎండీఏ అధికారులుగజం ధర రూ. 70,000 నిర్ణయించడం తోనే ఎవరూ ఆసక్తి చూప లేదని పలువురు సిబ్బంది ఆరోపణలు..మరోవైపు, తుర్కయాంజల్ ప్రాంతంలో 12 ప్లాట్లు వేలం వేయగా, కేవలం 2 ప్లాట్లు మాత్రమే అమ్ముడు పోవడంతో తీవ్ర నిరాశలో హెచ్ఎండీఏ..అధిక ధరలే కారణమని కొందరు, ప్రభుత్వ సంస్థల పైన నమ్మకం కోల్పోవడమే కారణమని విమర్శిస్తున్న మరికొందరు విశ్లేషకులు..

# వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్



**మల్కాజిగిరి సెప్టెంబర్ ,( సమయం న్యూస్,):** గత రాత్రి నగరం మొత్తం భారీ వర్షాలు పడ్డ విషయం తెలిసిందే. మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించడం జరిగింది.ముక్యంగా ఆర్. కే నగర్ లో చెట్టు కూలిపోవడం తో సిబ్బంది పెట్టి తగిన చెర్యలు తీసుకోవడం జరిగింది.విష్ణుపురి లో నాలా లో కొంత మంది ఇస్తానుసారంగా పరుపులు, చాపలు ఇతర సామాగ్రి వెయ్యడం తో కొన్ని ఇళ్లలోకి నీరు చేరడం తో హైడ్రా సిబ్బంది ద్వారా తొలిగించడం జరిగింది.గతం లో చిన్న వర్షానికి ఇళ్లలోకి నీరు వచ్చే పటేల్ నగర్ లో ఎక్కడ పెద్ద ఇబ్బందులు ఎదురు కాకపోవడం తో స్థానికులు హర్షం వ్యక్తం చేసారు.కార్పొరేటర్ శ్రవణ్ కృషి వల్లే ఇది సాధ్యమైందని రాజు అనే యువకుడు అనడం జరిగింది.ఈ కార్యక్రమం లో హార్టికల్చర్ రాజు, SFA గిరి, కాలనీ మాజీ అధ్యక్షులు వి.వి. గిరి, సంతోష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు గోదావరి నీరు.


• రూ. 2,085 కోట్ల కాంట్రాక్టు దక్కించుకున్న రాంకీ..



**హైదరాబాద్: సెప్టెంబర్19( సెప్టెంబర్ 19( సమయం న్యూస్) :** దేశంలో ప్రముఖ ఇన్‌ఫ్రా సంస్థలలో ఒకటైన రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ) నుండి రూ. 2,085 కోట్ల విలువైన కాంట్రాక్ట్‌ను దక్కించుకుంది..ఈ ఒప్పందం గోదావరి తాగు నీటి సరఫరా పథకం – ఫేజ్ II & ఫేజ్ III కి సంబంధించినది. ఇందులో భాగంగా మూసీ నది పునరుజ్జీవనానికి సహాయ పడటానికి ఉస్మాన్ సాగర్ హిమాయత్ సాగర్ రిజర్వాయర్లను గోదావరి నీటితో నింపనున్నారు.హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం) కింద రాంకీ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అనుబంధ సంస్థ అయిన మల్లన్న సాగర్ వాటర్ సప్లై లిమిటెడ్ ద్వారా ఈ ప్రాజెక్టును అమలు చేయనున్నారు. ఒప్పందంలో భాగంగా, రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రెండేళ్లలో నిర్మాణాన్ని చేపడుతుంది. పూర్తయిన తరువాత 10 సంవత్సరాల పాటు నిర్వహణను చూసుకుంటుంది."ఈ ప్రాజెక్ట్ పెరుగుతున్న తాగు నీటి అవసరాలను తీర్చడమే కాకుండా స్థిరమైన నీటి మౌలిక సదుపాయాలను నిర్మించాలనే మా నిబద్ధతను బలోపేతం చేస్తుంది. హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీతో భాగస్వామ్యం కావడం మాకు గర్వంగా ఉంది" అని రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ యంచర్ల రత్నాకర నాగరాజా పేర్కొన్నారు..

# రోడ్డు విస్తరణ పనులలో స్మశానవాటికలు, దర్గాను తొలగించకుండా చర్యలు తీసుకోవాలి

-ఎంఐఎం పార్టీ తాలూకా అధ్యక్షుడు ఎస్.బి. గుల్షన్



కొడంగల్ లో చేపట్టిన రోడ్డు విస్తరణలో కోస్గి రోడ్డులో ఉన్న స్మశాన వాటికలు, పోలీస్ స్టేషన్ సమీపంలోని దర్గాను తొలగించేందుకు ప్రయత్నించడం సరైంది కాదని ఎంఐఎం పార్టీ కొడంగల్ తాలూకా అధ్యక్షుడు ఎస్.బీ.గుల్షన్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ కొడంగల్ పట్టణ కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మత పరమైన వాటిని తొలగించే నిర్ణయం సరైంది కాదన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించేందుకు వెనుకాడేది లేదన్నారు. అభివృద్ధికి మేము వ్యతిరేకం కాదు.. కానీ రోడ్డు విస్తరణ పనుల్లో మత పరమైన స్మశాన వాటికలు, దర్గా ప్రాంతంలో వాటి పక్క నుంచి రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. కొడంగల్ మండల పరిధిలోని రావుల్ పల్లిలో రోడ్డు విస్తరణలో దర్గా పక్క నుంచి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. అదే విధంగా కొడంగల్ లో స్మశాన వాటికలు, దర్గాను తొలగించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో షేక్ రోమన్, ఎండీ.సర్తాజ్ హుస్సేన్, సయ్యద్ ముస్తఫా, షేక్ అజర్, ఎండీ.మూర్తజా హుస్సేన్, ఎండీ.ఏజాజ్, ఎండీ.రిజ్వాన్, ఎండీ.కాజిమ్ పాల్గొన్నారు.

# ఉద్యోగ వివరాలను ఇవ్వని కార్యదర్శుల పై మరోసారి సమీక్ష

## బి సి కమిషన్ వెల్లడి.



**హైదరాబాద్ సెప్టెంబర్ 19( సమయం న్యూస్) :** రాష్ట్ర బీసీ కమిషన్ సమావేశం ఈరోజు ఉదయం 11:30 గం లకు ఖైరతాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో ఛైర్మన్ జి. నిరంజన్ గారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి రంగు బాలలక్ష్మి మరియు కమిషన్ మెంబర్ సెక్రెటరీ శ్రీమతి బాల మాయ దేవి, ఐ.ఏ.ఎస్., పాల్గొన్నారు. నేటి సమావేశంలో అధికారులు డిప్యూటి డైరెక్టర్ యు. శ్రీనివాసరావు, ప్రత్యేక అధికారి కుమారి ఎన్. సునీత, సెక్షన్ ఆఫీసర్ జి. సతీష్ కుమార్, రీసెర్చ్ ఆఫీసర్ జి. లక్ష్మీ నారాయణ హాజరయ్యారు.ఈ సమావేశంలో కమిషన్ వివిధ అంశాలపై చర్చించింది. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న ఉద్యోగుల వివరాల సేకరణపై కమిషన్ సుదీర్ఘంగా చర్చించింది. ఉద్యోగుల వివరాలు ఇంకా సమర్పించని ప్రభుత్వ కార్యదర్శులతో త్వరలోనే సమావేశమై సమీక్షించాలని కమిషన్ నిర్ణయించింది. అలాగే ప్రభుత్వంలోని అన్ని విభాగ అధిపతుల కార్యాలయాలలో బీసీ సెల్‌ల ఏర్పాటుకు సిఫారసు చేయాలని కమిషన్ నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్ర బీసీ జాబితాలో ఉండి, కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చబడని 40 కులాల విషయంలో కమిషన్ ఇదివరకే కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి డా వీరేంద్ర కుమార్‌కు లేఖ రాయడం జరిగింది. ఇందుకు స్పందనగా కేంద్రమంత్రి ఈ విషయం వారి పరిశీలనలో ఉందని మరియు ఆర్టికల్%-%342ఏ ప్రకారం పార్లమెంట్ చట్టం ద్వారా కేంద్ర జాబితాలో చేర్చవలసి ఉంటుందని తెలిపారు. ఈ విషయమై 40 కులాలకు న్యాయం జరిగేలా కమిషన్ తనవంతు ప్రయత్నం చేయాలని నిర్ణయించింది. అంతేకాకుండా కమిషన్ కార్యాలయంలో గ్రంథాలయాన్ని ఒక నెల రోజులలో ప్రారంభించాలని కమిషన్ నిర్ణయించింది.తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం విద్యుత్ సంస్థలలో రిజర్వేషన్‌ల అమలు మరియు బీసీ ఉద్యోగుల ఇతర సమస్యలపై బీసీ కమిషన్‌కు సమర్పించిన వినతి పత్రాన్ని పరిశీలించి సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. తొలుత ఈ ఫిర్యాదులపై ప్రాథమిక నివేదికను ఆ సంస్థ నుండి కోరాలని మరియు తదనంతరం విద్యుత్ సంస్థల కార్యాలయాలను సందర్శించి, విచారణ జరపాలని కమిషన్ నిర్ణయించింది.

# బాలా నగర్ మండలంలో పలు విద్య సంస్థలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ విజేందిర బోయి.



**మహ బూబ్ నగర్ సెప్టెంబర్19( సమయం న్యూస్).:** బాలా నగర్ మండలం లో ఎస్.సి.బాలుర వసతి గృహం, జడ్. పి.ఉన్నత పాఠశాల,తెలంగాణ బాలికల గురుకుల పాఠ శాల,కళాశాల తనిఖీ చేసిన కలెక్టర్ఎస్.సి.బాలుర వసతి గృహం లో రిపేర్ల కు అంచనాలు రూపొందించాలి తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల,కళాశాల లో మెనూ పాటించకపోవడం తో ఆగ్రహంబాలానగర్ మండల కేంద్రం లో షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహ భవనం లో రిపేర్లు నిర్వహించుటకు అంచనాలు రూపొందించాలని పంచాయతీ రాజ్ ఈ ఈ ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.బాలానగర్ మండలం లో ప్రభుత్వ షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహం, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, తెలంగాణ బాలికల గురుకుల, జూనియర్ కళాశాల ను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహం ను అధికారులతో కలిసి పరిశీలించారు.వర్షాలు కురిసిన ప్పుడు బయట పొలాలు, రోడ్డు పై నుండి వరద నీరు వసతి గృహంలోని కిచెన్,వాష్ రూమ్ చుట్టుపక్కల వచ్చిన చేరి బురద తో విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయం గమనించివారు .వసతి గృహంలో బయట నుండి వచ్చే వరద నీరు పోయేందుకు డ్రైనేజీ పైప్ లైన్ రోడ్డు వెంబడి ఉన్న కచ్చా డ్రైన్ కు కలపాలని ఇందుకు అంచనాలు వేయాలని పంచాయతీ రాజ్ ఈ ఈ ని ఆదేశించారు.అదేవిధంగా వసతి గృహం బయట పొలంలో ఉన్న బావి నుండి నీరు వస్తున్నందున బావి యజమాని తో మాట్లాడి పూడ్చి వేసేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ ను ఆదేశించారు.వసతి గృహం ఆవరణలో వర్షం నీరు నిలవకుండా కాంక్రీట్, వసతి గృహ గదుల్లో ఫ్లోరింగ్,కిటికీలు,తలుపులు,కలరింగ్,ఇతర రిపేర్లకు అంచానాలు రూపొందించి నిధుల మంజూరుకు సమర్పించాలని పంచాయతీ రాజ్ ఈ ఈ ని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలలోఅక్షయపాత్ర ద్వారా వచ్చిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో భోజనం ఎలా ఉంది? అని అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో గత సంవత్సరం వచ్చిన పదవ తరగతి ఫలితాలను గురించి కలెక్టర్ పాఠశాల హెడ్ మాస్టర్ ను అడిగారు.గత సంవత్సరం 91 శాతం ఉత్తీర్ణులు అయ్యారని కలెక్టర్ కు వివరించారు..ఈ విద్యా సంవత్సరం లో 100 శాతం ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులను కోరారు . అమ్మ ఆదర్శ పాఠశాల కింద డైనింగ్ హాల్ నిర్మాణం మధ్యలో ఆగిపోయింది.డైనింగ్ హాల్ షెడ్ కు వెంటనే ఎస్టిమేట్స్ రూపొందించాలని పంచాయతీ రాజ్ ఈ ఈ ని ఆదేశించారు. అనంతరం తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను కలెక్టర్ తనిఖీ చేశారువంటగదిలోకి వెళ్లి విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఈరోజు మెనూ ఏంటి ఏమీ వండినారు అని అడిగారు.క్యారెట్ కు బదులు టమాటా వండినట్లు తెలిపారు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. బాలికలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అన్నారు.తహశీల్దార్,, ఎం.పి.డి. ఓ లు పర్యవేక్షణ చేయాలని సూచించారు స్టోర్ రూం,,కూరగాయలు భద్రపరిచే రూం ను సందర్శించారు.మెనూ ప్రకారం మంచి భోజనం అందించాలని, తాజా కూరగాయలు, ఆకుకూరలు , ఎప్పటికప్పుడు సరుకులు అందించేలా కాంట్రాక్టర్ కు సూచించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ తో పాటు పంచాయతీరాజ్ ఈ.ఈ శ్రీనివాసరెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు సునీత, తహసిల్దార్ శ్రీనివాసరెడ్డి ఎం.పి.డి.ఓ అనిల్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు

# ఇల్లందు డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**ఇల్లందు సెప్టెంబర్19( సమయం న్యూస్). :** ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గారు ఇల్లందు డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించినారు.సబ్ డివిజన్ పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,ఇల్లందు సీఐ సురేష్,టేకులపల్లి సీఐ సత్యనారాయణ మరియు సబ్ డివిజన్లోని ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.సబ్ డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎటువంటి నేరాలు జరగకుండా ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిత్యం అవగాహన కల్పించాలని తెలిపారు.అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకుని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.భాధితులకు అండగా ఉంటూ పోలీస్ శాఖపై మరింత నమ్మకాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ భాద్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అనంతరం డిఎస్పి కార్యాలయ పరిసరాలను పరిశీలించి, కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు.



# యువరాజ్ సింగ్ నా ఆరాధ్య క్రికెటర్

## విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ

టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ తన ఆరాధ్య క్రికెటర్ అని విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ తెలిపాడు. యువరాజ్ సింగ్ కొట్టిన 6 బంతుల్లో 6 సిక్స్‌లతోటే తాను క్రికెటర్ కావాలనుకున్నానని, టీమిండియాకు ప్రాతినిథ్యం వహించాలనుకున్నానని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్ 2025 టోర్నీలో అభిషేక్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్ చెలరేగాడు. పసికూన యూఏఈతో పాటు దాయాదీ పాకిస్థాన్ బౌలర్లను చెడుగుడు ఆడాడు.యూఏఈతో మ్యాచ్‌లో ఎదుర్కొన్న తొలి రెండు బంతులనే సిక్సర్, ఫోర్‌గా మలిచిన అభిషేక్ 13 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 31 పరుగులతో చిన్నపాటి తుఫాన్ సృష్టించాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో షాహిన్ షా అఫ్రిదిని చితక్కొట్టాడు. ఇన్నింగ్స్ తొలి రెండు బంతులను 4, 6గా తరలించాడు. అతని మరుసటి ఓవర్‌లో మరో సిక్స్, బౌండరీ బాదాడు. 16 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 30 పరుగులు చేసి వెనుదిరిగాడు. దాంతో షాహిన్ షా అఫ్రిది ఊపిరి పీల్చుకున్నాడు. అతని ఫియర్‌లెస్ గేమ్ అభిమానులతో పాటు ప్రత్యర్థి ఆటగాళ్లను ఆకట్టుకుంది. స్పిన్ ఆల్‌రౌండర్‌గా కెరీర్ ప్రారంభించిన అభిషేక్ శర్మ యువరాజ్ సింగ్ మార్గదర్శకంలో విధ్వంసకర బ్యాటర్‌గా మారాడు. అభిషేక్ శర్మకు యువరాజ్ సింగ్ దగ్గరుండి బ్యాటింగ్ మెళకువలు నేర్పించాడు. అతని గైడెన్స్ అభిషేక్ శర్మకు కలిసొచ్చింది. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున విధ్వంసకర ఇన్నింగ్స్‌లు ఆడిన అభిషేక్.. ఆ ప్రదర్శనతో టీమిండియాలోకి ఎంట్రీ ఇచ్చి అదరగొడుతున్నాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన అభిషేక్ శర్మ.. తన మెంటార్ యువరాజ్ సింగ్ తనకు ఎంతో స్ఫూర్తిదాయకమని చెప్పాడు.'యువరాజ్ సింగ్ నా ఆరాధ్య క్రికెటర్. యువీ పా.. ఒకే ఓవర్‌లో 6 సిక్స్‌లు కొట్టడం, భారత్ గెలిచిన ప్రపంచకప్ టోర్నీల్లో మెరుగైన ప్రదర్శన చేయడం నన్ను ఎంతో ఆకట్టుకున్నాయి. ఆ క్షణమే టీమిండియాకు ప్రాతినిథ్యం వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. యువీ పాను స్ఫూర్తిగా తీసుకొనే తాను క్రికెటర్‌గా ఎదిగాను.'అని ఓ ఇంటర్వ్యూలో అభిషేక్ శర్మ తెలిపాడు. అరంగేట్ర టీ20 ప్రపంచకప్ 2007లో ఇంగ్లండ్ దిగ్గజ బౌలర్ స్టువర్ట్ బ్రాడ్ బౌలింగ్‌లో యువరాజ్ సింగ్ 6 బంతుల్లో 6 సిక్స్‌లు బాదిన సంగతి తెలిసిందే. భారత్ గెలిచిన 2007 టీ20 ప్రపంచకప్‌తో పాటు 2011 వన్డే ప్రపంచకప్‌లో యువరాజ్ సింగ్ మెరుగైన ప్రదర్శన చేశాడు. ముఖ్యంగా 2011 వరల్డ్ కప్‌లో క్యాన్సర్‌తో పోరాడుతూనే దేశం తరఫున అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాడు. ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో అతను మైదానంలో రక్తపు వాంతులు చేసుకున్నాడు. అయినా వెనకడుగు వేయకుండా టోర్నీలో కొనసాగి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. అనంతరం క్యాన్సర్‌కు చికిత్స తీసుకోని కోలుకున్న యువరాజ్ సింగ్.. మునపటిలా ఆడలేకపోయాడు. దాంతో భారత జట్టుకు దూరమై 2019లో రిటైర్మెంట్ ప్రకటించాడు.

## శతక్కొట్టిన పడిక్కల్, ధ్రువ్ జురెల్!

సొంతగడ్డపై ఆస్ట్రేలియా-ఏతో జరిగిన తొలి అనధికారిక టెస్ట్‌ను భారత్-ఏ డ్రా చేసుకుంది. లక్నో వేదికగా శుక్రవారం ముగిసిన ఈ మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని భారత-ఏ జట్టు అద్భుత ప్రదర్శన కనబర్చింది. నాలుగు రోజుల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో ఇరు జట్ల బ్యాటర్లు మెరుగైన ప్రదర్శన చేశారు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆసీస్-ఏ 98 ఓవర్లలో 532/6 స్కోర్ వద్ద డిక్లేర్ ఇచ్చింది. సామ్ కొన్‌స్టాస్(109), జోష్ ఫిలిప్పే(123 నాటౌట్) శతకాలతో రాణించగా.. కాంప్‌బెల్ కెల్లవ్వా(88), లియామ్ స్కాట్(81), కూపర్ కొన్నొల్లీ(70) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో హర్ష్‌దూబె మూడు వికెట్లు తీయగా.. గుర్నూర్ బ్రార్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఖలీల్ అహ్మద్‌కు ఒక వికెట్ దక్కింది.అనంతరం భారత్-ఏ తొలి 141.1 ఓవర్లలో 531/7 స్కోర్ వద్ద డిక్లేర్డ్ ఇచ్చింది. దేవదత్ పడిక్కల్(150), ధ్రువ్ జురెల్(140) హాఫ్ సెంచరీలతో రాణించగా.. నారాయణ జగదీశన్(73), సాయి సుదర్శన్(73) హాఫ్ సెంచరీలతో సత్తా చాటారు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(8) తీవ్రంగా నిరాశపర్చాడు. ఆసీస్ బౌలర్లలో కోరే మూడు వికెట్లు తీయగా.. ఓ నీల్, గ్జేవియర్, లియామ్ స్కాట్, కూపర్ కొన్నొల్లీ తలో వికెట్ తీసారు. అనంతరం ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో 16 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 56 పరుగులు చేసింది. ఫలితం తేలే అవకాశం లేకపోవడంతో ఇరు జట్ల అంపైర్లు డ్రాకు అంగీకరించారు.సెప్టెంబర్ 23 నుంచి లక్నో వేదికగానే ఇరు జట్ల మధ్య రెండో అనధికారిక టెస్ట్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా వెటరన్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌తో పాటు మహమ్మద్ సిరాజ్ బరిలోకి దిగనున్నారు. వెస్టిండీస్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్‌కు ఈ మ్యాచ్‌తో రిథమ్ అందుకోనున్నారు. ఈ రెండు అనధికారిక టెస్ట్ సిరీస్‌ల్లో మెరుగైన ప్రదర్శన చేసే ఆటగాళ్లకు వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్‌లో చోటు దక్కనుంది.

# ఒమన్‌పై టీమిండియా కొత్త చరిత్ర సృష్టిస్తుందా?

ఆసియా కప్ 2025లో భాగంగా ఇండియా, ఒమన్ మధ్య మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఈ మ్యాచ్ అబుదాబిలోని షేక్ జాయెద్ క్రికెట్ స్టేడియంలో జరుగుతుంది.ఈ మ్యాచ్ భారత్‌కు చాలా స్పెషల్. టీమిండియా ఆడుతున్న 250వ టీ20 అంతర్జాతీయ మ్యాచ్ ఇది. ఈ ఘనత సాధించిన రెండో దేశంగా భారత్ నిలవనుంది. ఇప్పటివరకు పాకిస్తాన్ మాత్రమే అత్యధికంగా టీ20 మ్యాచ్‌లు ఆడింది. అబుదాబిలోని ఈ స్టేడియంలో టీమిండియా చాలా తక్కువ మ్యాచ్‌లు ఆడింది. కానీ ప్రస్తుత ఫామ్‌ను బట్టి చూస్తే, ఈ మ్యాచ్‌లో ఎలాంటి ఇబ్బంది ఉండదని భావిస్తున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. టీ20 ఫార్మాట్‌లో ఇండియా, ఒమన్ తలపడటం ఇదే మొదటిసారి. ఈ మ్యాచ్ ఫలితం టోర్నమెంట్‌లో ఎలాంటి ప్రభావం చూపదు, ఎందుకంటే గ్రూప్-ఎ నుంచి భారత్, పాకిస్తాన్ ఇప్పటికే సూపర్-4కు అర్హత సాధించాయి. అయినప్పటికీ, రెండు జట్లు తమ అత్యుత్తమ ప్రదర్శనను కనబరచాలని చూస్తున్నాయి. ముఖ్యంగా ఒమన్ జట్టు, కనీసం ఒక్క విజయం సాధించి టోర్నమెంట్ నుంచి బయటకు వెళ్లాలని ఆశిస్తోంది.




**ఇరు జట్ల స్క్వాడ్స్**

**టీమ్ ఇండియా స్క్వాడ్:** సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభమన్ గిల్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేశ్ శర్మ, అక్షర్ పటేల్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, కుల్‌దీప్ యాదవ్, సంజు శాంసన్, హర్షిత్ రాణా, రింకూ సింగ్.

**ఒమన్ స్క్వాడ్:** జతీందర్ సింగ్ (కెప్టెన్), హమ్మద్ మీర్జా, వినాయక్ శుక్లా, సూఫ్యాన్ యూసుఫ్, ఆశిష్ ఒడేదరా, ఆమిర్ కలీం, మహమ్మద్ నదీమ్, సూఫ్యాన్ మెహమూద్, ఆర్యన్ బిస్ట్, కరణ్ సోనవాలే, జిక్రియా ఇస్లాం, హస్నైన్ అలీ షా, ఫైసల్ షా, ముహమ్మద్ ఇమ్రాన్, నదీమ్ ఖాన్, షకీల్ అహ్మద్, సమయ్ శ్రీవాస్తవ.

# హ్యాట్రిక్ విక్టరీపై కన్నేసిన టీమిండియా

ఆసియాకప్ లీగ్ దశ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. గ్రూప్- ఏలో ఇప్పటికే సూపర్-4కి వెళ్లే జట్లపై అవగాహన రావడంతో ఈ మ్యాచ్ అప్రాధాన్యంగా మారిపోయింది. సూపర్-4లో మ్యాచ్ ప్రాక్టీస్ కోసం ఈ మ్యాచ్ ను భారత్ ఉపయోగించుకోనుంది. అలాగే జట్టులోని రిజర్వ్ ప్లేయర్ల సత్తా ను కూడా పరీక్షించనుంది. ఇక ఈ మ్యాచ్ అబుధాబిలో జరుగనుండగా, కచ్చితంగా బౌలింగ్ లైనప్ నుంచి మార్పులు ఎదురయ్యే అవకాశముంది. పిచ్ పేసర్లకు అనుకూలిస్తుండటంతో స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రాకు విశ్రాంతినిచ్చి, అర్షదీప్ సింగ్ ను ఆడించే అవకాశముంది. ఈ ఫార్మాట్లో 99 వికెట్లు తీసిన అర్షదీప్.. మరో వికెట్ తీస్తే వంద టీ20 వికెట్లు తీసిన భారత బౌలర్ గా రికార్డులకెక్కుతాడు. అతనితోపాటు హర్షిత్ రాణాను కూడా ఆడించే అవకాశముంది. ఈ క్రమంలో వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ లలో ఒకరికి విశ్రాంతినివ్వవచ్చు. ఈ టోర్నీలో రెండు మ్యాచ్ లు ఆడినప్పటికీ, మిడిలార్డర్లోని ముగ్గురు బ్యాటర్లు మాత్రం ఒక్క బంతిని కూడా ఎదుర్కోలేదు. స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, సంజూ శాంసన్ కు అస్సలు బ్యాట్ పట్టే అవకాశం రాలేదు. ఈ క్రమంలో ఈ మ్యాచ్ లో బ్యాటింగ్ ఆర్డర్లో ముందుకు పంపించే అవకాశముంది. ఇక వరుసగా విఫలమవుతున్న శుభమాన్ గిల్ కు విశ్రాంతినిచ్చి, అతని స్థానంలో శాంసన్ ను ఓపెనర్ గా పంపించే అవకాశముంది. ఇదే జరిగితే అదనపు బ్యాటర్ గా రింకూ సింగ్ ని తీసుకునే అవకాశముంది. ఇక బ్యాటింగ్ లో అభిషేక్ శర్మ, తెలుగు స్టార్ తిలక్ వర్మ, సూర్య కుమార్ యాదవ్ సత్తా చాటుతున్నారు. ముఖ్యంగా విధ్వంసమే టార్గెట్ గా బరిలోకి దిగి, ప్రత్యర్థి బౌలర్లను ఊచకోత కోస్తున్నారు. మరోసారి అలాంటి ఫీట్ నే ఒమన్ పై భారత అభిమానులు కోరుకుంటున్నారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక భారత్, ఒమన్ జట్లు తొలిసారి అంతర్జాతీయంగా ముఖాముఖిగా తలపడనున్నాయి. ఇప్పటికే సూపర్-4కి అర్హత సాధించడంతో ఈ మ్యాచ్ భారత్ కు అంత ముఖ్యమైనది కాదు. అయితే వచ్చే ఏడాది జరిగే టీ20 ప్రపంచకప్ క్వాలిఫయర్స్ లో పాల్గొనడానికి ముందు ఒమన్ ఆడే.. ఫుల్ మెంబర్ జట్టు భారతే కావడం విశేషం. తొలి రెండు మ్యాచ్ ల్లో బ్యాటింగ్ వైఫల్యంతో ఇబ్బంది పడిన ఒమన్.. ఈ మ్యాచ్ లో కాస్త గట్టి పోటీ ఇవ్వాలని భావిస్తోంది. ఆసియాకప్ లో ఒక్క మ్యాచ్ గెలవకపోయినా, ట్రోఫీలో వచ్చే అనుభవం ఎంతో ఉపకరించనుంది. ఏదేమైనా ఈ మ్యాచ్ లో తమ ఉనికిని చాటుకుని, టోర్నీ నుంచి కాస్త సానకూలంగా వెళ్లాలని ఒమన్ జట్టు భావిస్తోంది.



# మిచెల్ పెర్రీ విచిత్రమైన రికార్డు

క్రికెట్ చరిత్రలో అరుదైన రికార్డులు ఎన్నో ఉంటాయి. కానీ ఈ రికార్డు మాత్రం ఒక బౌలర్‌కు నిజంగానే షాక్‌నిచ్చింది. ఆస్ట్రేలియా వన్డే కప్‌లో మిచెల్ పెర్రీ అనే బౌలర్ తన బౌలింగ్‌లో ఏకంగా 101 పరుగులు ఇచ్చి, ఒక అరుదైన సెంచరీ నమోదు చేసుకున్నాడు. ఆస్ట్రేలియాలో జరుగుతున్న వన్డే కప్‌లో విక్టోరియా జట్టుకు చెందిన బౌలర్ మిచెల్ పెర్రీ ఒక విచిత్రమైన రికార్డును సాధించాడు. బ్యాటింగ్‌లో సెంచరీ చేస్తే గర్వంగా అనిపిస్తుంది, కానీ బౌలర్‌గా సెంచరీ చేస్తే మాత్రం బాధే మిగులుతుంది. పెర్రీ విషయంలో ఇదే జరిగింది. అతను తన బౌలింగ్‌లో ఏకంగా 101 పరుగులు ఇచ్చి సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ చెత్త రికార్డుతో అతడి పేరు ఆస్ట్రేలియా వన్డే కప్ చరిత్రలో రెండో అత్యంత ఖరీదైన బౌలర్‌గా నమోదైంది.విక్టోరియా జట్టు తరపున తస్మానియన్ టైగర్స్ జట్టుపై ఆడుతూ మిచెల్ పెర్రీ 9.3 ఓవర్లలో 101 పరుగులు ఇచ్చాడు. అయితే, అదృష్టం కొద్దీ ఒక పరుగుతో ఆస్ట్రేలియా వన్డే కప్‌లో అత్యంత ఖరీదైన బౌలర్‌గా నిలవకుండా తప్పించుకున్నాడు. ఈ రికార్డు ఇంతకుముందు విక్టోరియా బౌలర్ విల్ సదర్‌లాండ్‌పై ఉంది. సదర్‌లాండ్ 10 ఓవర్లలో 102 పరుగులు ఇచ్చాడు.తస్మానియన్ టైగర్స్ జట్టు 49.3 ఓవర్లలో 381 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఈ భారీ స్కోర్‌కు మిచెల్ పెర్రీ బౌలింగ్ కూడా ఒక కారణం. మొత్తం 381 పరుగులలో పెర్రీ ఒక్కడే 101 పరుగులు ఇచ్చాడు. అయితే, ఇక్కడ ఒక ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. అతను ఈ మ్యాచ్‌లో విక్టోరియా జట్టుకు అత్యంత విజయవంతమైన బౌలర్‌గా కూడా నిలిచాడు. తస్మానియన్ టైగర్స్ కోల్పోయిన 10 వికెట్లలో, 4 వికెట్లు పెర్రీకే దక్కాయి. అంటే, ఒకేసారి అత్యంత ఖరీదైన బౌలర్‌గా, అత్యంత విజయవంతమైన బౌలర్‌గా నిలవడం చాలా విచిత్రం.ఈ మ్యాచ్‌లో తస్మానియన్ బ్యాట్స్‌మెన్‌లు చెలరేగి ఆడారు. ముఖ్యంగా, మాథ్యూ వేడ్ కేవలం 68 బంతుల్లో 6 సిక్స్‌లు, 8 ఫోర్ల సహాయంతో 105 పరుగులు చేసి సెంచరీ సాధించాడు. అతని స్ట్రైక్ రేట్ 154.41గా ఉంది. వేడ్‌తో పాటు, మిచెల్ ఓవెన్ 252కి పైగా స్ట్రైక్ రేట్‌తో 53 పరుగులు చేయగా, నిఖిల్ చౌదరి 49 బంతుల్లో 67 పరుగులు చేశాడు. ఈ విధ్వంసకర బ్యాటింగ్ ముందు పెర్రీ బౌలింగ్ తేలిపోయింది.

# తరచూ వార్తల్లో నిలుస్తున్న పాండ్య




టీమ్‌ఇండియా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య ఈ మధ్య తరచూ వార్తల్లో నిలుస్తున్నాడు. అయితే అది తన ఆట పట్ల కాదు. కాంట్రవర్సీలో విషయంలో. కెరీర్?లో రాణించి నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతున్న పాండ్య, క్రికెట్?తోనే కాదు, వ్యక్తిగత జీవితంతో కూడా వార్తల్లో ఉంటాడు. ఇటీవల నటాషా స్టాంకోవిక్‌తో విడాకులు తీసుకున్న తర్వాత, అతడి వ్యక్తిగత జీవితంపై కొత్త రూమర్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.డివోర్స్? తర్వాత హాలీవుడ్ సింగర్, మోడల్ జాస్మిన్ వాలియాతో రిలేషన్?షిప్?లో ఉన్నట్లు, ఆమెతో డేటింగ్ చేస్తున్నట్లు ప్రచారం జరిగింది. ఈ రిలేషన్ కూడా బ్రేక్ అయ్యిందన్న వార్తలు ఇటీవల వచ్చాయి. అయితే పాండ్య, నటాషాకు విడాకులు ఇవ్వకముందే జాస్మిన్?తో రిలేషన్?షిప్?లో ఉన్నాడా? అన్న కొత్త సందేహాలు తాజాగా పుట్టుకొస్తున్నాయి. దీనికి సోషల్ మీడియాలోని ఓ పోస్టే కారణం. మోడల్ జాస్మిన్ వాలియా ఇటీవల సోషల్ మీడియాలో ఓ వీడియో షేర్ చేశారు. అయితే ఓ యూజర్ ఈ పోస్ట్?కు చేసిన కామెంట్ ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ కామెంట్ ప్రకారం, ఆమె రిలేషన్?షిప్ దాదాపు రెండు సంవత్సరాలపాటు కొనసాగిందట. అలా అయితే 2024 జూలైలో నటాషా- హార్దిక్ విడాకులు ప్రకటించే కంటే ముందే జాస్మిన్‌తో రిలేషన్ మొదలైందన్న అనుమానం బలపడింది. అయితే ఆ కామెంట్‌ను జాస్మిన్ లైక్ చేయడం దీనికి మరింత బలం చేకూర్చినట్లైంది! దీంతో అభిమానులు ఇది ఓ మౌన అంగీకారమని భావిస్తున్నారు. హార్దిక్- జాస్మిన్ రూమర్స్ కొత్తవి కావు. ముందే వీరిద్దరూ తమతమ గ్రీస్ ట్రిప్‌కు సంబంధించిన ఫొటోలు ఒకే సమయంలో షేర్ చేయడంతో అనుమానాలు మొదలయ్యాయి. తర్వాత దుబాయ్‌లో కూడా వీరిద్దరూ కలిసి కనిపించారు. ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్‌ఇండియా - పాకిస్థాన్ మ్యాచ్, ఆ తర్వాత బీచ్‌లో తీసుకున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అంతేకాదు, హార్దిక్ మ్యాచ్‌లకు జాస్మిన్ ప్రత్యక్షంగా హాజరై స్టాండ్స్‌లో చీర్స్ చేసిన సందర్భాలు ఉన్నాయి. 2025లో ఐపీఎల్?లోనూ ముంబయి ఇండియన్స్? మ్యాచ్?లకు జాస్మిన్ వాలియా హాజరైంది. అప్పుడు కూడా ఈ విషయం చర్చనీయాంశమైంది. కోల్?కతాతో మ్యాచ్?లో ఏకంగా జాస్మిన్ ముంబయి ఇండియన్స్ టీమ్ బస్సులో కనిపించింది. ప్లేయర్ల కుటుంబ సభ్యులతో కలిసి ప్రయాణించింది. సాధారణంగా అది కుటుంబ సభ్యులకే కేటాయించిన బస్ అయినా, జాస్మిన్ అందులో ఉండటం డేటింగ్ నిజమే అని అనుకున్నారు. హార్దిక్ పాండ్య- నటాషా స్టాంకోవిక్ 2020లో పెళ్లి చేసుకున్నారు. అదే ఏడాది అగస్త్య అనే కొడుక్కి తల్లిదండ్రులయ్యారు. 2023లో మరోసారి ఉదయపూర్‌లో ఘనంగా పెళ్లి వేడుక నిర్వహించారు. కానీ 2024లో విడాకుల ప్రకటన చేశారు. ఆ సమయానికి వారి మధ్య ఉన్న విభేదాలు కొత్తవేమీ కావని, చాలా కాలం క్రితమే ప్రారంభమయ్యాయని ఇప్పుడు అభిమానులు చర్చిస్తున్నారు. నటాషా - హార్దిక్ విడాకుల తర్వాత, జాస్మిన్ వాలియా రిలేషన్ అంటూ రూమర్స్ బయటకు వచ్చాయి. ఇప్పుడు మరో మోడల్ నటి మహికా శర్మతో కూడా ఆయన పేరు లింక్ అవుతోంది. దీంతో అభిమానుల్లో కొత్త సందేహం మొదలైంది. నటాషా, జాస్మిన్ సంబంధాల మధ్యే ఆయన కొత్త లవ్ స్టోరీ ప్రారంభమైందా అని ప్రశ్నలు వేస్తున్నారు. అయితే ఈ పుకార్లపై హార్దిక్ ఇప్పటిదాకా ఎటువంటి రియాక్షన్ ఇవ్వలేదు. జాస్మిన్ కూడా ప్రత్యక్షంగా ఏం చెప్పలేదు. కానీ సోషల్ మీడియాలో వచ్చే సంకేతాలు మాత్రం అభిమానుల్లో కొత్త చర్చలకు దారి తీస్తున్నాయి. ఇలా క్రికెట్?తోపాటు హార్దిక్ వ్యక్తిగత జీవితం కాంట్రవర్సీకి గురవుతున్నాడు. ఇది అతడి ఇమేజ్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుందో అనేలా సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

20-09-25 Samayam_Layout 1 9/20/2025 3:01 AM Page 12





# రికార్డులు సృష్టిస్తున్న మిరాయ్

యంగ్ హీరో తేజ సజ్జా నటించిన మిరాయ్ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో రితికా నాయక్ హీరోయిన్‌గా, మంచు మనోజ్ శక్తివంతమైన విలన్‌గా నటించారు. సెప్టెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా కేవలం ఐదు రోజుల్లోనే 100 కోట్ల మార్క్ దాటగా, 7 రోజుల్లో రూ.112.10 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించినట్లు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధికారికంగా ప్రకటించింది. ఈ విషయాన్ని సోషల్ మీడియాలో స్పెషల్ పోస్టర్ ద్వారా షేర్ చేశారు. తెలుగు సినీ రంగంలో కొత్త ప్రయోగాలకు ఎప్పుడూ ఆదరణ లభిస్తూనే ఉంటుంది. మంచి కంటెంట్‌తో వస్తే హీరో ఎవరన్నది పట్టించుకోకుండా హిట్ చేస్తామని ప్రేక్షకులు మరోసారి నిరూపించారు. అందుకు ప్రత్యక్ష ఉదాహరణే 'మిరాయ్'. తేజ సజ్జా హీరోగా, మంచు మనోజ్ శక్తివంతమైన విలన్ పాత్రలో నటించిన ఈ చిత్రం వసూళ్ల పరంగా మాత్రమే కాకుండా, కంటెంట్ పరంగా కూడా ప్రశంసలు అందుకుంది. సైన్స్ ఫిక్షన్, యాక్షన్, భావోద్వేగాల మేళవింపుగా సాగే ఈ కథలో 'మహాబీర్ లామా' పాత్రలో మంచు మనోజ్ కొత్తగా కనిపించగా తేజ సజ్జా మరోసారి తన నటనతో యూత్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని విజువల్స్, కథనం, టెక్నికల్ ప్రెజెంటేషన్‌తో కొత్త రేంజ్‌లో సినిమాను తీర్చిదిద్దాడు. వీఎఫ్ఎక్స్ వర్క్, యాక్షన్ సీక్వెన్సులు హాలీవుడ్ స్థాయిలో ఉండటంతో ప్రేక్షకులు వెండితెరపై మళ్లీ మళ్లీ చూసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ భారీ బడ్జెట్‌తో రాజీ లేకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇందులో రితికా నాయక్ , శ్రియా చరణ్, జగపతిబాబు తదితరులు కీలక పాత్రల్లో నటించారు.

## కుర్రకారులకు హీటెక్కిస్తున్న
# అనుపమ పరమేశ్వరన్

అందాల ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. సింపుల్‌గా కనిపిస్తూనే కుర్రకారు మనసుదోచేస్తుంది ఈ బ్యూటీ. తాజాగా ఈ అమ్మడు చుడీదార్‌లో తన అంద చందాలతో మతి పోగొడుతుంది. మరి మీరు కూడా ఆఫొటోస్ పై ఓ లుక్ వేయండి. బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. రీసెంట్‌గా రెండు సినిమాలతో ఆడియన్స్ ముందుకు వచ్చింది. అందులో ఒకటి డిజాస్టర్ అయినా మరో మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. దీంతో ఈ బ్యూటీ కెరీర్ మరింత ఫామ్‌లోకి వచ్చిందనే చెప్పాలి. ప్రేమమ్ మూవీతో తెలుగు వెండితెరకు పరిచయమైన చిన్నది అనుపమ పరమేశ్వరన్, ఈ అమ్మడు మొదటి సినిమాతో మంచి ఫేమ్ తెచ్చుకుంది. దీంతో వరసగా ఆఫర్స్ అందుకుంటూ, టాలీవుడ్ క్రేజీ హీరోయిన్‌గా తన సత్తా చాటుతుంది. రీసెంట్‌గా పరదా మూవీతో తెలుగు అభిమానులను పలకరించింది ఈ బ్యూటీ కానీ ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది. కానీ కిష్కిందపురి సినిమాతో బ్లాక్ బస్టర్ ఖాతాలో వేసుకొంది. ఈ అమ్మడు డీజే టిల్లు స్క్వేర్ మూవీతో మంచి ఫాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఈ మూవీలో ఈ అమ్మడు గ్లామర్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయ్యారు.దీంతో ఈ మూవీ తర్వాత వరసగా ఆఫర్స్ అందుకుంటూ బ్లాక్ బస్టర్స్ హిట్స్ తన ఖాతాలో వేసుకుంటుంది. సక్సెస్ జోష్‌లో ఉన్న ఈ చిన్నది తాజాగా చుడీదార్‌లో తన అంద చందాలతో అందరి మనసు దోచేస్తూ నెట్టింట హల్ చల్ చేస్తుంది.



# దమ్మురేపుతున్న శాన్వీ శ్రీవాస్తవ

ఈ బ్యూటీ చేసింది తెలుగులో నాలుగు సినిమాలే.. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది. కొన్ని సినిమాల్లో తన అందంతో ప్రేక్షకులను కవ్వించింది. కానీ చేసిన సినిమాల్లో మొదటి సినిమా తప్ప మిగిలినవి అన్ని ఫ్లాప్ అయ్యాయి. దాంతో ఆమె తెలుగు సినిమాలకు పూర్తిగా దూరం అయ్యింది. ఇంతరభాషల్లో సినిమాలు చేస్తుంది. కానీ అక్కడ కూడా స్టార్ గా ఎదగలేకపోయింది. లవ్లీ సినిమా గుర్తుందా.? ఆది సాయి కుమార్ హీరోగా నటించిన ఈ సినిమాకు బీఏ జయ దర్శకత్వం వహించారు. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో హీరోయిన్ గా నటించింది శాన్వీ శ్రీవాస్తవ. తొలి సినిమాతోనే తన క్యూట్ పర్ఫామెన్స్ తో కవ్వించింది. ఆతర్వాత ఈ బ్యూటీకి వరుస ఆఫర్స్ వచ్చాయి. సుశాంత్ అడ్డా, మంచు విష్ణు రౌడీ, మరోసారి ఆదితో ప్యార్ మే పడిపోయానే సినిమాల్లో నటించింది. కానీ అవేమి వర్కౌట్ కాలేదు. దాంతో కన్నడ ఇండస్ట్రీకి వెళ్ళింది. అక్కడ కాస్త పర్లేదు అనిపించుకుంది. ఆ మధ్య అతడే శ్రీమన్నారాయణ డబ్బింగ్ మూవీతో మరోసారి తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఆ సమయంలో శాన్వీ మాట్లాడుతూ తెలుగులో అవకాశాలు రావడం లేదు అని కన్నీళ్లు పెట్టుకుంది. తనకు ఎందుకు ఛాన్స్ లు రాలేదో అర్థం కావడం లేదు అని స్టేజ్ పైనే కన్నీళ్లు పెట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఇప్పుడు కన్నడలోనే సినిమాలు చేస్తుంది. అక్కడ కూడా ప్రస్తుతం శాన్వీ శ్రీవాస్తవకు చెప్పుకోదగ్గ సినిమాలు రావడం లేదు. సోషల్ మీడియాతోనే ఈ చిన్నది కాలం గడిపేస్తుంది. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది.



# జూనియర్ ఎన్టీఆర్‌కు గాయం..

టాలీవుడ్ అగ్ర హీరో జూనియర్ ఎన్టీఆర్ స్వల్పంగా గాయపడ్డారు. హైదరాబాద్ నగరంలో ఒక వాణిజ్య ప్రకటన చిత్రీకరణ జరుగుతుండగా ఆయన కాలికి స్వల్ప గాయమైంది. వెంటనే ఆయనకు ప్రాథమిక చికిత్స అందించారు. యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్న సమయంలో కిందపడటంతో గాయమైంది. వెంటనే వ్యక్తిగత సిబ్బంది ప్రైవేటు ఆసుపత్రికి తరలించింది. ఎన్టీఆర్‌కు చిన్న గాయ-మే అయిందని, అభిమానులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని చిత్ర పరిశ్రమ వర్గాలు తెలియజేస్తున్నాయి. ఎన్టీఆర్ అనారోగ్యంపై వచ్చే ఊహాగానాలను ఎవరూ నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఎన్టీఆర్ క్షేమంగానే ఉన్నారని, కంగారు పడాల్సిన అవసరం ఏమీ లేదని ఆయన సన్నిహిత వర్గాలు కూడా చెబుతున్నాయి. ఈ విషయం తెలియడంతో అభిమానులు సామాజిక మాధ్యమాల ద్వారా ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.



Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNIVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**